జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 208 విశాఖపట్నం | బుధవారం 29 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## మరోసారి ఢిల్లీకి జగన్..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ఢిల్లీ టూర్ వెళ్లనున్నారు. బుధవారం జగన్ ఢిల్లీ బయలు దేరనున్నారు. ఈ నెలలో ముఖ్యమంత్రి ఢిల్లీ టూర్ వెళ్లడం ఇది రెండోసారి కావడం విశేషం. ఇదిలా ఉంటే సోమవారం జగన్ మోహన్ రెడ్డి గవర్నర్‌తో భేటీ అయిన విషయం తెలిసిందే. గవర్నర్‌తో భేటీ వెంటనే సీఎమ్ ఢిల్లీ పర్యటనకు సిద్ధం కావడం ఆసక్తిగా మారింది. ఇదిలా ఉంటే ఈ నెల 17వ తేదీన సీఎమ్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రధానితో భేటీ అయిన విషయం తెలిసిందే. ఇక తాజాగా చేపట్టనున్న పర్యటనలోనూ జగన్ మోహన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలవనున్నట్లు సమాచారం. ప్రధానితో పాటు.. పలుశాఖల మంత్రులను కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఏపీలో రూ.1441 కోట్లతో భారీ ప్రాజెక్ట్




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం వరాలజల్లు కురిపించింది. దేశంలోని మూడు బల్క్ డ్రగ్ పార్కుల్లో ఒకదానిని ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కేంద్ర ఫార్మాస్యూటికల్స్ శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖూబా తెలిపారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మూడు బల్క్ డ్రగ్ పార్కులను మంజూరు చేసిందని కేంద్ర ఫార్మాస్యూటికల్స్ శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖూబా రాజ్యసభలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా తొండంగి మండలంలో 2000.46 ఎకరాల విస్తీర్ణంలో బల్క్ డ్రగ్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నామని, పార్క్ అభివృద్ధికి అవసరమైన భూమిని ఇప్పటికే సేకరించామని కేంద్ర మంత్రి తెలిపారు. బల్క్ డ్రగ్ పార్క్‌లో కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ అభివృద్ధి అంచనా వ్యయం రూ.1441 కోట్లు అని, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.1,000 కోట్లు గ్రాంట్‌గా ఇస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. బల్క్ డ్రగ్ పార్క్‌లోని తయారీ యూనిట్లకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి అడిగినప్పుడు ఇతర ప్రయోజనాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం స్థిర మూలధన పెట్టుబడి కోసం తీసుకున్న టర్మ్ లోన్‌పై కేంద్రం 3% వడ్డీ రాయితీని ఇస్తోందని, 10 సంవత్సరాల కాలానికి రాష్ట్రానికి చేరిన నికర SGSTలో 100% తిరిగి కేంద్రం చెల్లించనుందనీ కేంద్రమంత్రి తెలిపారు. కాకినాడ ప్రాంతంలో ఫార్మాస్యూటికల్ రంగానికి ఆర్థిక కార్యకలాపాలను రూపొందించడానికి ఈ పార్క్ ఉపయోగపడనుందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. కేంద్ర సహాయంపై ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ.. బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధి చేయడం వల్ల కాకినాడ ప్రాంతం దేశంలోనే ఫార్మాస్యూటికల్ హబ్‌గా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి జీవీఎల్ కృతజ్ఞతలు తెలిపారు.



## అదానీ చేతికి మరో ప్రముఖ మీడియా గ్రూప్

న్యూఢిల్లీ : క్వింటిలియన్ బిజినెస్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 49 శాతం వాటాను సుమారు రూ.48 కోట్లతో ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానీ కి చెందిన ఏఎంజీ మీడియా నెట్‌వర్క్స్ కొనుగోలు చేసింది. ఈ వివరాలను అదానీ ఎంటర్‌ప్రైజస్ లిమిటెడ్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలిపింది. ఈ లావాదేవీ గురించి గత ఏడాది మే నెలలో ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.47.84 కోట్ల విలువైన ఈ లావాదేవీ మార్చి 27న పూర్తయిందని అదానీ ఎంటర్‌ప్రైజస్ తెలిపింది. బ్లూమ్‌బర్గ్ క్వింట్ అనే డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను క్వింటిలియన్ బిజినెస్ మీడియా నడుపుతోంది.

### కర్ణాటకలో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు జైలుశిక్ష..

## నెల దాటినా అనర్హత వేటు ఏది?



బెంగళూరు, : పరువు నష్టం కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని పార్లమెంటు సెక్రటేరియట్ ఆగమేఘాలమీద రద్దుచేసింది. కానీ, కర్ణాటకలో జైలు శిక్ష పడిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేల విషయంలో మాత్రం అక్కడి అసెంబ్లీ అధికారులు చర్యలు తీసుకొనేందుకు వణికిపోతున్నారు. రాహుల్‌గాంధీకి సూరత్ న్యాయస్థానం రెండేండ్ల జైలు శిక్ష విధించిన మరుసటి రోజే–శుక్రవారం ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేశారు. కర్ణాటకలో ఇద్దరు ఎమ్మెల్యేలకు కోర్టులు శిక్ష విధించి కూడా రెండు నెలలు అవుతున్నది. ఇప్పటివరకూ వారి సభ్యత్వాలు రద్దు కాలేదు. పైపెచ్చు వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీకి వారు సన్నాహాలు చేసుకొంటున్నారు. హావేరీ పట్టణంలో అభివృద్ధి పనుల అమల్లో అవినీతికి పాల్పడిన నేరానికి హావేరీ బీజేపీ ఎమ్మెల్యే నెహ్రూ ఓలేకర్, ఆయన కుమారులు మంజునాథ్ ఓలేకర్, దేవరాజ్ ఓలేకర్‌కు న్యాయమూర్తి జయంత్‌కుమార్ గత నెల 13న రెండేండ్ల జైలు శిక్ష, రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. హావేరీ పట్టణంలో కాంక్రీట్ రహదార్ల నిర్మాణం, ఇతర పనులను ఓలేకర్ తన కుమారులకే కాంట్రాక్టుకు ఇప్పించి రూ.50 లక్షల మేరకు అవినీతికి పాల్పడినట్టు నేరం రుజువైంది. నెహ్రూ ఓలేకర్‌కు బెయిల్ మంజూరు చేశారు.

మరో ఎమ్మెల్యేకు నాలుగేండ్ల జైలు

చెక్ బౌన్స్ కేసులో చిక్‌మగళూరు జిల్లా మూడిగెరె బీజేపీ ఎమ్మెల్యే ఎంపీ కుమారస్వామికి ఇకడి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం నాలుగేండ్ల జైలు శిక్ష విధించింది. హెచ్‌ఆర్ హూవప్ప గౌడ అనే వ్యక్తి నుంచి కుమారస్వామి రూ.1,38,65,000 కోట్ల రుణం తీసుకొని చెల్లని చెక్కులు ఇచ్చినందుకు న్యాయమూర్తి జీ ప్రీత్ గత నెల 13న నాలుగేండ్ల జైలు శిక్ష విధించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు కుమారస్వామి ప్రయత్నాలు మొదలుపెట్టారు. వీరి సభ్యత్వ రద్దుపై కర్ణాటక అసెంబ్లీ అధికారులు నోరు మెదుపటం లేదు.

## బంగ్లా ఖాళీ చేస్తా : లోక్‌సభ సెక్రటేరియట్‌కు రాహుల్ లేఖ



న్యూఢిల్లీ : తన హక్కులకు భంగం వాటిల్లకుండా అధికారులు లేఖలో పేర్కొన్న విధంగా బంగ్లాను ఖాళీ చేస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం తెలిపారు. అధికారుల ఆదేశాలను తాను తప్పకుండా పాటిస్తానని పేర్కొంటూ లోక్‌సభ సెక్రటేరియట్‌కు ఓ లేఖ రాశారు. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడటంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఇటీవల లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో నిబంధనల ప్రకారం.. నెల రోజుల్లోపు అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 12– తుగ్లక్‌లేన్‌లోని అధికార బంగ్లాను ఏప్రిల్ 22లోగా ఖాళీ చేయాలంటూ రాహుల్‌కు లోక్‌సభ సెక్రటేరిరు సోమవారం నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ లేఖపై రాహుల్ స్పందించారు. 12– తుగ్లక్‌లేన్‌లోని తన నివాసాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ పంపిన లేఖ అందిందని, అందుకు కృతజ్ఞతలని అన్నారు. ప్రజల తీర్పుతో నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన తాను ఈ బంగ్లాలో ఉన్నానని, ఇక్కడ తనకు చాలా సంతోషకరమైన జ్ఞాపకాలున్నాయని అన్నారు. తన హక్కులకు భంగం కలగకుండా.. లేఖలో పేర్కొన్న విధంగా వ్యవహరించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నానని, అది తన బాధ్యత అని, త్వరలో బంగ్లాను ఖాళీ చేస్తానని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

## పరువు నష్టం కేసులో ఉద్ధవ్ సహా ఆదిత్యఠాక్రే, సంజయ్ రౌత్‌కు ఢిల్లీ హైకోర్టు సమన్లు..



మహారాష్ట్ర: పరువు నష్టం కేసులో శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే వర్గం)అధినేత ఉద్ధవ్ ఠాక్రే, ఆయన తనయుడు ఆదిత్య ఠాక్రేలకు ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గం నేత రాహుల్ రమేశ్ షెవాలే కేసు వేశారు. ఈ క్రమంలో కోర్టు సమన్లు ఇచ్చింది. అలాగే శివసేన నేత సంజయ్ రౌత్‌కు సైతం కోర్టు సమన్లు పంపింది. ఈ కేసును ఏప్రిల్ 17న విచారించనున్నది. శివసేన మౌత్‌పీస్ 'సామ్నా'లో గతంలో రాహుల్ రమేశ్ షెవాలేపై కథనం ప్రచురించింది. కరాచీలో హెూటల్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కథనం ప్రచురించి, తన ప్రతిష్టను దెబ్బతీశారని షెవాలే ఆరోపించారు. ఈ మేరకు ఢిల్లీ కోర్టును ఆశ్రయించగా.. ఉద్ధవ్ ఠాక్రే, ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్‌లకు సమన్లు జారీ చేసింది. ముగ్గురు నేతలతో పాటు గూగుల్, ట్విట్టర్‌కు సైతం నోటీసులు జారీ చేసిన కోర్టు 30రోజుల్లో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి తన ప్రతిష్టను కించపరిచేలా ఉన్న కథనాలను తొలగించాలని రాహుల్ రమేశ్ షెవాలే డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. రమేశ్‌పై లైంగిక దాడి ఆరోపణలు వచ్చాయి. దుబాయిలో పనిచేస్తున్న ఫ్యాషన్ డిజైనర్ షెవాలే తనపై లైంగిక దాడి చేశాడని ఆరోపించింది. పెళ్లి సాకుతో 2020 సంవత్సరం నుంచి షెవాలే లైంగికంగా వేధిస్తున్నారని సదరు మహిళ ఆరోపించింది. బాధితురాలు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు కూడా ఫిర్యాదు చేసింది. షెవాలే ముంబై సౌత్ సెంట్రల్ నుంచి ఎంపీ, నాలుగు సార్లు బీఎంసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా కొనసాగారు.

## కొనసాగుతున్న కరోనా వైరస్ వ్యాప్తి..

### 11 వేలకు చేరువలో యాక్టివ్ కేసులు



ఢిల్లీ: దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత వారం రోజుల నుంచి కొత్త కేసులు భారీ స్థాయిలో నమోదవుతున్నాయి. అయితే, నిన్న మొన్నటితోపోలిస్తే నేడు కొత్త కేసుల్లో స్వల్ప తగ్గుదల కనిపిస్తోంది. వరుసగా రెండు రోజులు 1,800లకు పైనే నమోదైన కొత్త కేసులు.. నేడు 1,500వేలకు పడిపోయాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గత 24 గంటల్లో 1,20,958 మందికి వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయగా.. 1,573 కొత్త కేసులు బయటపడ్డాయి. దీంతో దేశంలో ఇప్పటి వరకు కొవిడ్ బారిన పడిన వారి సంఖ్య 4,47,07, 525కి చేరింది. ఇక దేశంలో యాక్టివ్ కేసులు 11వేలకు చేరువలో ఉన్నాయి. ప్రస్తుతం 10,981 కేసులు యాక్టివ్‌గా ఉన్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు కరోనా కారణంగా ఒక్క కేరళ నలుగురు మృతి చెందారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 5,30,841కి చేరింది. మరోవైపు కరోనా మహమ్మారి నుంచి 4,41,65,703 మంది కోలుకున్నారు. ఇక ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.02 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రికవరీ రేటు 98.79 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 (220,65,65,361) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

## త్రాగునీటి సమస్యలపై ముదునూరి సమీక్ష



నరసాపురం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : వేసవి కాలం దృష్ట్యా నియోజకవర్గంలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టేందుకు శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రానున్న వేసవికాలం దృష్ట్యా నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులన ఆదేశించారు. వేసవి కాలంలో ప్రజలకు పుష్కలంగా స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని అవసరమైన చోట్ల ఉపాధి హామీ కూలీలతో చెరువుల పూడిక, వ్యర్థాలను తొలగించాలని అన్నారు. ప్రతి మంచి నీటి చెరువులను, ట్యాంకులను పూర్తిగా నింపాలని మంచి నీటి నాణ్యతను ట్యాంకులలోని నీటి స్థాయిని తరుచూ పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గంలో వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోపంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా కర్నాటి నరసింహారావు



నరసాపురం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని మంగళవారం వాసవి క్లబ్ సమావేశం ఏర్పాటుచేసి నూతన అధ్యక్షుడిగా కర్నాటి .నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా ఆతుకూరి .భాస్కర్ ట్రెజరర్ వేచ్చా .ఉమా మహేష్ లను ఎన్నుకున్నారు వీరిని దృశ్యాలవాతో సత్కరించిన ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ భవిరిశెట్టి .రామారావు, ముచ్చర్ల రామ కోటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమానికి నాయకులుగా విచ్చేసిన ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ పొట్టి. హనుమంతరావు జిల్లా గవర్నర్ కజయం. విజయలక్ష్మి సెక్రటరీ అర్వపల్లి. సత్యనారాయణ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. లక్ష్మీరాజ్యం, గుండా వెంకటమామహేశ్వర తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పుష్కరిణి (పెద్ద కోనేరు) అభివృద్ధి పరిశీలించిన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి:శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి పుష్కరిణి (పెద్ద కోనేరు) అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పుష్కరిణి (పెద్ద కోనేరు) అభివృద్ధిలో భాగంగా ప్రోక్లైన్తో ఇప్పటికే 90 శాతం పూడిక పనులు మరియు మోటార్ల ద్వారా కోనేటిలో నీటిని పూర్తిస్థాయిలో తోడటం జరిగిందని అన్నారు.ఇప్పటికే పెద్దకోనేటి లో ప్రోక్లైన్ ఉపయోగించి 90% పనులను చేయటం జరిగిందని, కోనేరులో దిగుడుబావి ఉండటం వలన మట్టి జారిపోవడం వలన ప్రోక్లైన్ పనిచేయలేకపోవడం వలన ఈరోజు క్రేన్ ద్వారా మాన్యువల్గా పనులను ప్రారంభించడం జరిగిందని, రెండు రోజులు ట్రైల్ చూసి మరొక క్రేన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.సుమారు 500 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయలు గారి హయాంలో తిమ్మరాజయ్య గారు నిర్మించినటువంటి ఈ కోనేటిని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచి మంగళగిరి పుర ప్రజలకు, భక్తులకు అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తున్నామని అన్నారు.ఎండోమెంట్ కమిషనర్ హరి జవహర్లాల్ ని శ్రీరామ నవమి అనంతరం పెద్ద కోనేరు వద్దకు తీసుకువచ్చి వారి సలహాలు సూచనలు తీసుకొని రెండు నెలల్లో పనులను పూర్తి చేయడానికి వాన కాలంలోపే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి సంకల్పించడం జరిగిందని అన్నారు.

## పులి మస్తాన్ ఏడవ వర్ధంతి

శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాళహస్తి నియోజకవర్గం సుప



పరిచయలు, దళితజాతి ముద్దుబిడ్డ, దళిత నాయకులు అయినటువంటి పులి మస్తాన్ ఏడవ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి చిన్నం కాలయ్య, సిపిఐ జిల్లా నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జనామాల గురవయ్య ,దళిత గిరిజన సంఘం నాయకులు అల్లం మనీ,కన్నాలి రమేష్ ,కోటయ్య మొదలగు దళిత సంఘం నాయకులు వర్ధంతి కార్యక్రమంలోపాల్గొని నివాళులర్పించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం కూడా కొనసాగింది.

## బిజినెస్ ఉమెన్ ఎక్స్ పో ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మిని డ్వాక్రా బజార్



మలాపురం మార్చి28 ప్రజాపాలన ప్రతినిధి :డా. బి. ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లాలో ఈనెల 31వ తేది నుండి ఏప్రిల్ 9 వ తేది వరకు మిని సరస్ డ్వాక్రా బజార్ ను బిజినెస్ ఉమెన్ ఎక్స్ పో పేరుతో జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఈరోజు మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ ప్రచారానికి సంబంధించిన బ్రోచర్, మరియు ఆడియో, వీడియో సిడిలను జిల్లా కలక్టరు హిమాన్షు శుక్లా మంగళ వారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారు ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాబార్డ్, ఎస్.బి.ఐ. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా, సి.జి. జి. బి వంటి జాతీయ బ్యాంకులు, ఓ.ఎన్. జి.సి. గెయిల్, రిలయన్స్ వంటి కార్పొరేట్ దిగ్గజ సంస్థల సహకారం మరియు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల సహకారంతో నూతనంగా ఏర్పడి న డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొట్ట మొదటిసారిగా బిజి నెస్ ఉమెన్ ఎక్స్ పో ఈనెల 31వ తేది సాయంత్రం నుండి ప్రారంభమవు తుందన్నారు. చేనేత వస్త్రాలు, హస్త కళల ద్వారా రూపొందించిన వస్తువులు, నోరూరించే కోనసీమ వంటకాలు మరియు వివిధ జిల్లాలలోని నైపుణ్యం కలిగి న ఔత్సాహిక మహిళా స్వయం సహాయక సంఘాలలోని పారిశ్రా మిక వేత్తలచే రూపొందించబడిన ఉత్పత్తులను సుమారు 100 స్టాల్స్ తో ఏర్పాటు చేస్తున్న బిజినెస్ ఉమెన్ ఎక్సో పో ను తిలకించడ%శీ%తో పాటు సరసమైన ధరలకు తమకు నచ్చిన ఉత్పత్తు లను కొనుగోలు చేయవచ్చున న్నారు. ఈనెల 31వ తేదీ నుండి ఏప్రిల్ 9 వ తేది వరకు ప్రతి రోజూ ఉదయం 10 గం.ల నుండి రాత్రి 10 గం. ల వరకు అమలాపురంలోని జి.ఎం.సి. బాలయోగి స్టేడియం ప్రాంగణం ముక్తే శ్వరం రోడ్ లో ఏర్పాటుచేసిన బిజినెస్ ఉమెన్ ఎక్స్ పో ను ప్రజలు సందర్శించి, నచ్చిన ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా పారిశ్రామిక వేత్తల ను ప్రోత్సహించి వారి వ్యాపారాభి వృద్ధికి తోడ్పాటు న%శీ%దించాలని ఈ సందర్భంగా జిల్లా కలక్టరు కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, నాబార్డు ఏజీఎం స్వామి నాయుడు, డిఆర్డిఏ పిడి పి శివశంకర్ ప్రసాద్ ఏ పి డి ఎం ఎం జిలాని, ఎల్ డి ఎమ్ లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జిఎంసి బాలయోగి స్టేడియంలో,ఏప్రిల్ మొదటి వారంలో జిమ్ ప్రారంభం:కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం మార్చి28 ప్రజాపాలన ప్రతినిధి. :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ కల్చరల్ సొసైటీ కార్యనిర్వహక కమిటీ సభ్యు లు ఓఎన్జిసి కార్పొరేట్ సంస్థ సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న జిమ్, బ్యాట్మెంటన్ క్రికెట్ ఇతర క్రీడా వసతులు అత్యాధునికంగా ఉండేలా వినూత్న ఆలోచనలతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ వారి చాంబర్ నందు జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ కల్చరల్ సొసైటీ కార్యనిర్వా హక కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక వసతులతో స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియంలో జిమ్, బ్యాట్మెంటన్ క్రికెట్ స్విమ్మింగ్ తదితర వసతులు ఉండేలా సభ్యులు చర్యలు తీసుకోవాల న్నారు. ఏప్రిల్ మొదటి వారంలో జిమ్ ప్రారం భోత్సవానికి చర్యలు చేపట్టాలని సూచించారు. క్రీడా ప్రాంగణంలో జిమ్ నిర్వహణకు హెచ్ఆర్ కోచ్ ను, రోజు వారి పరి శుభ్రత కొరకు ఒక కార్మికుడిని నియమించాలన్నారు. నిర్వహణ అనేది చాలా పకడ్బందీగా చేప ట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కమిటీ సభ్యులకు సూచించారు. ఈ క్రీడా వసతులు వినియో గించుకోదలచినవారు ప్రవేశ సభ్యత్వ రుసుము రూ .1000 లు, నెలవారి యూజర్ చార్జీలు అధికారులకు రూ.500 లు, ప్రైవేట్ వ్యక్తులకు రూ 1000లుగా నిర్ణయించడం జరిగిందన్నారు. నిర్వహణ వ్యయాన్ని నెల వారీ యూజర్ చార్జీల నుండి చెల్లించాలని సూచించారు. తాగునీటి వసతులు సీసీ కెమెరాలు మ్యూజిక్ సిస్టం, ఇతర వసతులు కల్పించాలని ఆదేశిం చారు. మహిళలకు ప్రత్యేకంగా క్రీడా వసతులు ఆయా విభాగాలలో ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా ప్రాంగణంలో ఉదయం పూట మూడు గంటలు సాయంత్రం మూడు గంటలు విధులు నిర్వహించేలా ఇద్దరు వైద్యులను ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఉండేలా నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొరను ఆదేశించారు.క్రీడా ప్రాంగణం నందు వాచ్ మెన్ ను కూడా నియమించాలని ఆదేశించారు జిమ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేకించి బ్యాంక్ ఖాతాను ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు కమిటీ కన్వీనర్ జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్, సభ్యులు డిఆర్డిఏ పిడి మీ శివశంకర్ ప్రసాద్ సిపిఓ వెంకటేశ్వ ర్లు కలెక్టరేట్ ఎఓ కాశీ విశ్వేశ్వర రావు, పురపాలక సంఘ కమిషనర్ విఐపి నాయుడు జిల్లా విద్యాశాఖ అధికారిని ఎం కమల కుమారి మార్కెటింగ్ శాఖ ఏడి కె విశాలాక్షి డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్రప్రదేశ్ ను వైసీపీ నాయకులు గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చేశారు

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి,):అక్రమ సంపాదన కోసం వైసీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ చరిత్రను దిగజారుస్తున్నారన్నారు.రాష్ట్రంలో రాజ్యమేలుతున్న గంజాయి మాఫియా పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ అంటే నాడు వరి పంట గుర్తుకొచ్చేదని వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయి గుర్తుకొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగేళ్ల వైసిపి పాలనలో గంజాయి,గుట్కా,మైన్, వైన్, ఇసుక,ల్యాండ్ మాఫియాతో వైసీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వెనక్కి నెట్టి వ్యక్తిగత ఆస్తులు పెంచుకుంటున్నారని డా.చదలవాడ ఆరోపించారు.పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో టిటిడి కాంట్రాక్ట్ ఉద్యోగి గంజాయి సరఫరాలో వైసీపీ నాయకులకు వాటా ఉందని తిరుమల వెంకటేశ్వర స్వామి చరిత్రను వైసీపీ నాయకులు మస్కబారుస్తున్నారని డా.చదలవాడ మండిపడ్డారు.గురజాల నియోజకవర్గం దైద గ్రామంలో గంజాయి సాగులో వైసీపీ నాయకులకు వాటా ఉందన్నారు.వైజాగ్ ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు వైసీపీ నాయకుల ప్రోత్బలంతో వైసీపీ గుండాలు సాగు చేయడం సిగ్గుచేటు అన్నారు.చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ను యూస్ ఆఫ్ డూయింగ్ లో నెంబర్ వన్ స్థానంలో నిలిపారన్న విషయాన్ని గుర్తు చేశారు.జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను మాదకద్రవ్యాల మాఫియాలో నెంబర్ వన్ స్థానంలో నిలిపారని డా.చదలవాడ ఎద్దేవా చేశారు.గంజాయి ఎక్కడ పట్టుబడిన గంజాయి సరఫరా కేంద్ర బిందువు ఆంధ్రప్రదేశ్ ను సూచిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మె ల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు మార్చ్ 28 ప్రజాపాలన ప్రతినిధి:మండ లపరిధిలోని ముప్పాళ్ళ గ్రామంలో గడపగడపకు -మ న ప్రభుత్వం కార్యక్రమంలోశాసనసభ్యులు మొండి తోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకువెళ్లిప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్ర జల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండాపలు సంక్షేమ పథకాలతో పాటు ప్రజా ప్రయోజనాల కో సం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ వి శ్వ సనీయతకు మారుపేరుగా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే చెందు తుందని అన్నారు ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల కు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా -లేదా ? ,ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ , ప్ర జలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే ప రిష్కరించే విధంగా చర్యలు చేపట్టేలా ముందుకు సా గుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ న ల్లాని రమాదేవి, సొసైటీ అధ్యక్షులు నల్లాని అయ్యన్న, బండారుపల్లి కపిల్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు కొణకంచి భద్రయ్య, మందడపు శ్రీను వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలను వింటమే కాదు... పరిష్కరించడంలో కూడా ముందుంటామ్

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 28 (ప్రజా పాలన ప్రతినిధి.,): ప్రజల నుండి వచ్చే సమస్యలను వెంటమే కాదని పరిష్కరించడంలో కూడా ముందుం డి పరిష్కరిస్తానని ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తానని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నరసరావుపేట పురవీధుల్లో చెత్త తొలగింపు కార్యక్రమంలో భాగంగా మూడో రోజు పట్టణంలోని మోటార్ సైకిల్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ రోజు 5వ వార్డ్ లోని క్రిస్టియన్ పాలెం, శివ సంజీవ కాలనీ, క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ మరియు పలు ప్రాంతాల్లో పర్యటించారు అనంతరం గతంలో 31వ వార్డులోని నాదుబినేడు డ్రైనేజ్ పెద్ద కాలవని గత కొన్ని సంవత్సరాల తరబడిన చెత్తని మున్సిపల్ అధికారులు పారిశుభ్రం చేసిన వాటిని పరిశీలించారు, అనంతరం మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సచివాలయం సెక్రటరీని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను 60 లక్షల రూపాయలతో మిషన్ తీసుకువచ్చి కాలువలు క్లీన్ చేస్తున్నట్లు తెలిపారు. పెద్ద పెద్ద డ్రైనేజీలు పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయాయని వాటిని క్లీన్ చేపిస్తున్నామని అన్నారు.చెత్త ఎవ్వరూ రోడ్ల పై వేయవద్దు, మీ దగ్గరకు వచ్చిన మున్సిపల్ వాహనాల్లో వేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించండి అని అన్నారు.దయచేసి ప్రజలందరూ అభివృద్ధిని సహకరించుదాం, మన నరసరావుపేట ను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట మునిసిపల్ సిబ్బంది వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



జుజ్జూరు మార్చ్ 28 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పా టు చేసిన వీరులపాడు మండల పరిధి వైయస్సార్ ఆ సరా మూడో విడత కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతి థిగా పాల్గొని మహిళలకు చెక్కును పంపిణీచేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమ మే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య ఆశయమని, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూ త, అమ్మఒడి, 45 సంవత్సరాల వయసు వారికి రూ. 18,750, సున్నా వడ్డీ పథకం డ్వాక్రా రుణాల మాఫీ తో మహిళలను ఆర్థికంగా నిలబెట్టిన ఘనత ఒక్క జ గన్ కే దక్కిందన్నారుఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జ డ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, వైస్ ఎంపిపిఆదాం, నాగుల్ మీరా, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటేరు మల్లీశ్వరి సూర్య నారాయణ, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరా వు, స్థానిక గ్రామ సర్పంచ్ కోటి మరియు పలు గ్రామా ల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఒలిపింయాడ్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



కంచికచర్ల మార్చి 28 ప్రజాపాలన ప్రతినిధిప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఒలింపియాడ్ ఫలితాలలో శ్రీ చైత న్యకంచికచర్లవిద్యార్థులు తమప్రతిభనుచూపారు.మొత్తం 128 మంది విద్యార్థులు ఐ.ఎన్.టి.ఎస్.ఓ రెం డోవ స్థాయి పరీక్ష రాయగా 119 మంది విద్యార్థులు 59 బంగారు పతకాలు, ల్యాబ్ టాప్ వంటి మరెన్నో విలువైన బహుమతులు గెలుచుకోవడం గర్వకారణం అని , మాథ్స్ -32, ఇంగ్లీష్-23, జీ కే -29, సైన్స్-35, సామర్థ్యాల సాధనలో -2 స్థానాలు సాధించారు అని ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలియజేశారు దేశ వ్యాప్తంగా మూడు,నాలుగు, ఐదు స్థానాలు గెలిచిన నాగబ్రిందా శ్రీ,బ్రాహ్మణి, షణ్ముక్ సాయి రుచిక ని అ భినందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ పట్టణ ప్రాంత విద్యార్థలకు పోటీగా అద్భుతమైన ప్రతిభను చూపా రని అభినందించారు. ఇందుకు కారణమైన విద్యార్థి ని విద్యార్థులను,తల్లిదండ్రులను, గురువులను స్కూ ల్ యాజమన్యం అభినందించారు.

## అంకుర ఆలోచనలతో నైపుణ్య సమాజాన్ని నిర్మిద్దాం

**పాఠశాల విద్య కమిషనర్,సమగ్రశిక్షా ఎస్పీడీ ఎస్.సురేష్ కుమార్ విద్యార్థుల సైన్స్ ప్రయోగాలతో ఈఎండిపి 2023 ఎక్స్ పో**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విద్యార్థి దశ నుంచే సృజనాత్మకతను జోడించి అంకుర ఆలోచనలతో నైపుణ్య సమాజాన్ని నిర్మిద్దామని పాఠశాల విద్య కమీషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు శ్రీ ఎస్ సురేష్ కుమార్ అన్నారు. బుధవారం పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా, ఎస్సీఈఆర్టీ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అంకుర సాధికారిక అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 52 ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పారిశ్రామిక ఆలోచనలకు నాంది పలుకుతాయని పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో విజ్ఞాన నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. విద్య సమాజ మార్పునకు ఉపకరించే అత్యంత విలువైన ఆయుధం అన్నారు. మనిషిలో మార్పు తీసుకుని రావడమే విద్య ప్రధాన లక్ష్యమన్నారు. పరీక్షల్లో మార్కుల కంటే మెదడులో పదునైన ఆలోచనలు కలగడమే ముఖ్యమని ఉద్బోధించారు. సమాజంలోని వివిధ రకాల వృత్తులు జీవనాధార మైన వ్యవసాయం, పరిశ్రమలు వంటి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలను విద్యార్థులు సరదాగా పరిశీలించి, పరిశోధించి నేర్చుకోవడానికి ఈఎండిపి (ఎంటర్ ప్రెన్యూయల్ మైండ్ సెట్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం) అనే స్వయం అభ్యసన ప్రాజెక్టు చక్కగా ఉపకరిస్తుందన్నారు.పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులందరికీ వృత్తి నైపుణ్యాలు అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరు జీవితంలో నైపుణ్యాలను అన్వయించ గలిగేల అభ్యాసాలు చేయించాలని ఉపాధ్యాయులను కోరారు. అలా చేస్తే రేపటి భవిష్యత్తును పిల్లల నైపుణ్యాల ద్వారా కొలమానం చేయవచ్చన్నారు.

**తమ చుట్టూ పరిసరాలే... విద్యార్థుల ప్రతిభకు తార్కాణాలు**

రాష్ట్రంలో 4776 విద్యార్థి సమూహాలుగా ఏర్పడి సమాజంలో తమ చుట్టూ జరుగుతున్న పరిస్థితులను పరిణామాలను సమస్యలకు పరిష్కారమార్గాల కోసం విద్యార్థులు కృషి చేయడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల్లో ఉండే ఉత్సుకతను, జిజ్ఞాసను ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. శాస్త్రీయ వైజ్ఞానిక అంశాలను పిల్లలకు పరిచయం చేయడం ద్వారా నైపుణ్యాలతో కూడిన సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందించిన వారమవుతామన్నారు. పాఠశాలలో వృత్తివిద్యను తప్పనిసరిగా ఉపాధ్యాయులు బాధ్యతతో నేర్పించాలని కోరారు. తద్వారా ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవడమే కాకుండా పాఠశాల వాతావరణం ఆశించిన స్థాయికి చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్టీ డైరెక్టర్ డా. బి. ప్రతాపరెడ్డి , ఈఎండిపి ప్రోగ్రాం ప్రధాన బాధ్యులు డా. నెగ్రిన్ మిద్లాజ్, ఈఎండిపి కోఆర్డినేటర్ టి. పద్మావతి, అప్లాట్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు సతీష్ దుల్ల, ఎన్టీఆర్ జిల్లా డీఈవో సి రేణుక, ఉద్యం లెర్నింగ్ ఫౌండేషన్, రీప్ బెనిఫిట్, మేకర్ ఘాట్ వంటి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజకీయ చైతన్య సదస్సు కార్యక్రమం



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: పాత గుంటూరు నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో నాయి బ్రాహ్మణులకు రాజకీయ చైతన్య సదస్సు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కు సభాధ్యక్షులుగా నాయి బ్రాహ్మణ ఉద్యోగ సాంస్కృతిక సంఘఅధ్యక్షులు పివి రమణయ్య గారు సభా అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రముఖ బహుజన నాయకులు వి జి ఆర్ నారగోని గారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు అన్ని ఒక త్రాటిపైకి వచ్చి రాజ్యాధికారం వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు అగ్రవర్ణాలు పెట్టే పార్టీలలో ఈ సమాజంలో అత్యధికమైన జనాభా ఉన్న ఈ వర్గాలన్నీ పీడితులుగా మాత్రమే మిగిలిపోయారు అని అన్నారు రానున్న రోజుల్లో బహుజనులు అందరికీ ఒక రాజకీయ పార్టీ రాబోతుందని ఉన్నారు బడ్జెట్లో మన వాటా మనకు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు బహుజన నాయకులు ప్రొఫెసర్ ఆకురాతి మురళీకృష్ణ గారు మాట్లాడుతూ బహుజనలందరూ ఐక్యమై రాజ్యాధికారం సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు నాయి బ్రాహ్మణ సంఘం ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ సత్య కృష్ణ గారు వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోనుగుంట్ల ఎల్లమందరావు గారు నాయి బ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక అధ్యక్షులు పిల్లట్ల సుధాకర్ గారు ఆర్ఎంపి పిఎంపి వైద్యులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గారుబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లుట్ల మోహన్ రావు గారు నవ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాము గారు తదితర నాయకులతోపాటు పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పోషక విలువలకై చిరు ధాన్యాల వాడకం అవసరం: డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ వై. రాధ



వేటపాలెం, మార్చి 28, ప్రజాపాలన : పోషక విలువల కోసం, పౌష్టికాహారం లోపం లేకుండా చూసేందుకు, ప్రతి ఒక్కరూ రోజువారి ఆహారంలో చిరుధాన్యాల వాడాలని,డాక్టర్ ఎన్టిఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ వై.రాధ స్పష్టం చేశారు. వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని, లక్ష మొక్కల నర్సరీ నందు, ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి అధ్యక్షతన, పొదుపు మహిళ లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్య క్రమంలో, ముఖ్య అతిథిగా డాక్టర్ రాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లా డుతూ, 2023ను చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని, చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నామని, భవిష్యత్తులో చిరుధా న్యాలకు మంచి గిరాకీ ఉంటుందన్నారు. జొన్న బిస్కెట్లు, జొన్న కేకు, జొన్న ముద్దలు తదితర జొన్నతో చేసే ఉత్పత్తులను, మాస్టర్ ట్రైనర్ కర్ణ సువర్ణ తయారు చేసి, ప్రయోగాత్మకంగా చూపించారు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి ఎస్ చంద్రారెడ్డితోపాటు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శీలం బ్లెస్సి సాగర్, ప్రొటెక్ట్ సంస్థ కోఆర్డినేటర్ ఎం.శ్రీరామ్మూర్తి, రిసోర్స్‌పర్సన్ కొల్లి రత్నకుమారి, కార్యకర్తలు మయూరి, దయామణి, పాలేటి శ్రీను పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి: సెక్టార్ సూపర్ వైజర్ పుష్పవల్లి



వేటపాలెం, మార్చి 28, ప్రజాపాలన : అంగన్వాడీ కేంద్రంలో మంచి పౌష్టికాహారం, గుడ్డు, పాలు అందించాలని, గృహ సందర్శనలు చేసి, గర్భవతులు, బాలింతలు, పిల్లలకు, రక్తహీనత, పౌష్టికాహార లోపం లేకుండా అవగాహన కల్పించాలని, వేటపాలెం 1 సెక్టార్ సూపర్ వైజర్ పుష్ప వల్లి అన్నారు. వేటపాలెం ప్రాజెక్టు లోని వేటపాలెం 1 సెక్టార్ నందు, పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ పుష్పవల్లి మాట్లాడుతూ, ప్రతినెల 0-5 సంవత్సరాల పిల్లలందరి ఎత్తు, బరువులను కరెక్ట్ గా తీసి, పోషణ లోపం ఉన్నవారిని గుర్తించాలన్నారు. గర్భం మొదలైనప్పటి నుండి, బిడ్డ పుట్టిన 24 నెలల వరకు, ఉన్న కాల పరిమితిని గోల్డెన్ డేస్ అంటారన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ కల్పన, గర్భవతులు, బాలింతలు, కిషోరీ బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు,గ్లాసులు పంపిణీ



చీరాల, మార్చి 28, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరా ల,ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ దత్తత తీసుకున్న చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం రామాపురం నందలి, మండల పరి షత్ ప్రాథమిక పాఠశాల లోని, విద్యార్థినీ, విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. 109 మంది బాల బాలికలకు, భోజనము చేయటానికి స్టీల్ ప్లేట్లు, రాగి జావ త్రాగటానికి స్టీల్ గ్లాసులు పంపిణీ చేశా మని, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పోలుదాసు రామకృష్ణ తెలిపారు. డా.బాబూరావు విద్య, ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, చిన్నారు లకు వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డా.ఐ. బాబూరావు, క్లబ్ అడ్మిని స్ట్రేషన్ డైరెక్టర్ పోలుదాసు రామకృష్ణ, యస్.వి.స్వామి, హెడ్ మాస్టర్, కె.నారాయ ణమ్మ, టీచర్స్ యస్.పద్మా వతి, డి.వీరాంజమ్మ, బాల బాలికలు పాల్గొన్నారు.

## టి.టి. డి.చైర్మన్ సుబ్బారెడ్డి రాజీనామా చేయాలి: హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి



చీరాల, మార్చి 28, ప్రజాపాలన : తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో గంజాయి విక్రయాలు వెలుగులోకి రావటం అత్యంత దారుణమని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై. వి.సుబ్బారెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని, హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి డిమాండ్ చేశారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో గంజాయి ఉత్పత్తి కేంద్ర బిందువుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మారిందని ఆరోపించారు.అత్యంత పవిత్ర క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో, శ్రీ కలియుగ వేంకటే శ్వర స్వామి వారి సన్నిధానము నందు, మాదకద్రవ్యమైన గంజాయి దేవస్థానంలో పనిచేసే ఉద్యోగి ద్వారా తీసుకురావటం అధికారుల నిర్ల క్ష్యానికి, భద్రతా సిబ్బంది వైఫల్యానికి నిదర్శనం అన్నారు.గత ప్రభు త్వాల్లో కూడా ఇలాంటి సంఘ టనలు జరగలేదని,కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విపరీతంగా గంజాయి ఉత్పత్తి బాగా పెరిగిపోయి, పాఠశాలల యందు కూడా గంజాయి సేవిస్తున్నా రన్న సంఘటనలు తరచూ వినాల్సి వస్తుందని, ఆరోపణలు చేస్తూ, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవ స్థానంలో, ఇంతటి ఘాతుకానికి పాల్పడిన అధికారులపై, కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఇలాంటివి పునరావృతం కాకుండా, భక్తుల మనోభావా లు దెబ్బతినకుండా చూడాలని కోరారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి, తక్షణమే ఆ పదవి నుంచి తప్పుకోవాలని, హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి డిమాండ్ చేశారు.

## జెసి విచారణ సమగ్రంగా చేపట్టాలి: కర్నాకుల ఆంజనేయులు

గోకవరం ప్రజా పాలన మార్చి 28: గోకవరం మండలం రంపయరంపాలెం గ్రామంలో సుందరమ్మ సత్రానికి సంబంధించిన 89 ఎకరాల భూమికి జేసి విచారణ సమగ్రంగా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు తెలిపారు. మంగళవారం నాడు రంప ఎర్రంపాలెం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన సత్రం భూమిని బడా భూస్వాములు ఆక్రమించుకొని. శిస్తులు లేకుండా అక్రమంగా అనుభవిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పలుమార్లు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి ఆఫీసులకు వినతి పత్రాలు అందించడం, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ ఆందోళనలో భాగంగా సోమవారం రాజమహేంద్రవరం స్పందన కార్యక్రమానికి కలెక్టర్ ఆఫీస్ ముట్టడించడం జరిగింది.ఈ ముట్టడికి జాయింట్ కలెక్టర్ స్పందించి 29 వ తారీకున సుందరమ్మ సత్రం భూమికి విచారణకు వస్తామని, బహిరంగ వేలంపాటలు నిర్వహిస్తామని తెలిపారు .కొంతమంది భూస్వాములు తమ రాజకీయ అండదండలతో విచారణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో. రైతు కూలీ సంఘం కమిటీ సభ్యుల పాల్గొన్నారు

## విద్యార్థి దశ అనేది జీవితంలో చాలా ముఖ్యం ఈ దశలోనే నైపుణ్యతలను పెంపొందించుకోవాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 28 (ప్రజా పాలన ప్రతినిధి): జె. ఎన్. టి. యు. నరసరావుపేట కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో డెవలప్ ట్రీస్ సంస్థ సౌజన్యంతో జాతీయ స్థాయి సాంకేతిక సమ్మేళనం "స్పెక్ట్రర్-2కె23" ముగింపు కార్యక్రమానికి డెవలప్ ట్రీస్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డి. శ్రావణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "విద్యార్థి దశ అనేది జీవితంలో చాలా ముఖ్యం, ఈ దశలోనే నైపుణ్యాలను పెంపొందించుకోవడం, క్రమశిక్షణ అలవరచోకోవడం అత్యంత ఆవశ్యకం. ముఖంగా మూడవ సంవత్సర విద్యార్థులు ప్రొఫెషనల్ సర్టిఫికేషన్స్ పై దృష్టి సారించాలి. జె. ఎన్. టి. యు. నరసరావుపేట విద్యార్థుల సృజనాత్మకత, క్రమశిక్షణ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. రాబోయే రోజులలో ఈ కళాశాలలో ప్రాంగణ నియామకాలు నిర్వహించడానికి అవకాశాలను పరిశీలిస్తామని" తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ "సాంకేతిక సమ్మేళనానికి మంచి స్పందన వచ్చిందని. సాంకేతిక మరియు సాంకేతికేతర పోటీలలో వివిధ కళాశాలలకు చెందిన 524 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాన్ని అభినందించారు". డెవలప్ ట్రీస్ సంస్థకు చెందిన 13 మంది సాంకేతిక నిపుణులు పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ముఖ్య అతిథి శ్రావణ్ , కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు, వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తదనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శోభన్ బాబు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి. శివ రామ కృష్ణ, ఫాకల్టీ కోఆర్డినేటర్ రాకేష్, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ సంజయ్, అతిక పాల్గొన్నారు.

## ఏపీలో ఎన్నికలపై బోండా ఉమా సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్/అమరావతి: ఏపీలో ఎన్నికలపై టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ముందస్తు ఎన్నికలొచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. ఏపీలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జనసేనతో పొత్తు నిర్ణయం.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కలసి తీసుకుంటారని చెప్పారు. పది కోట్లు కాదు.. వైసీపీ ఎమ్మెల్యేలు పది వేల రూపాయల ఖరీదు కూడా చేయరని వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు కొనుగోలుపై వైసీపీ చెత్త ఆరోపణలను బోండా ఉమా ఖండించారు.

కాసేపట్లో పొలిట్‌బ్యూరో సమావేశం

మరోవైపు హైదరాబాద్ ఎన్టీఆర్‌భవన్ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం మరికాసేపట్లో జరుగనుంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభంకానుంది.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 29, మార్చి 2023**

## రియలెస్టేట్ కోసమే 'రీజినల్ రింగ్ రోడ్'!

హైదరాబాద్ నగరం చుట్టూ 2007లో నిర్మించిన జవహర్‌లాల్ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40కి.మీ. దూరంలో 340 కి.మీ. పొడవైన 'రీజినల్ రింగ్ రోడ్డు' నిర్మాణ పనులను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రాంతీయ వలయ రహదారి కేంద్ర ప్రభుత్వం 'భారత్ మాతా పరియోజన' పథకం మొదటి ఫేజ్‌లో భాగంగా నిర్మాణం కాబోతుంది. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఏడు జిల్లాలు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భోనగిరి, నల్లగొండ, వికారాబాద్ గుండా చౌటుప్పల్ దగ్గర భోనగిరి నుంచి వచ్చే రోడ్డు కలుస్తుంది. ఈ జిల్లాలలోని 25 చిన్న పట్టణాలు, దాదాపు 300 గ్రామాలు ఈ రింగ్ రోడ్డు వల్ల ప్రభావితమవుతాయి. 100 మీటర్ల వెడల్పుతో నిర్మాణం కాబోతున్న ఈ రోడ్డును ఆరు లేదా ఎనిమిది వరుసల రోడ్డుగా తయారుచేస్తారట. హైదరాబాద్‌కు ఉత్తర భాగాన రాబోతున్న ఈ రోడ్డు నర్సాపూర్, ప్రజ్ఞాపూర్, గజ్వేల్, యాదాద్రి, భోనగిరి మీదుగా చౌటుప్పల్‌కు 158 కి.మీ. దూరం సాగి సంగారెడ్డి దగ్గర రోడ్డు వలయం పూర్తి చేసుకుంటుంది. ఈ రోడ్డు వేయడానికి హైదరాబాద్‌కు ఉత్తర భాగాన 1852 ఎకరాల భూమి, దక్షిణ భాగాన దాదాపు రెండువేల ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించవలసి ఉంటుంది. మొత్తం భూసేకరణలో ప్రభుత్వం నుంచి వాడుకునేది అతితక్కువగా ఉంది. రైతుల నుంచి సేకరించడానికి ప్రక్రియ ప్రారంభించిన భూమి అంతా కూడా చిన్న, సన్నకారు రైతుల భూమిబీ ఈ భూములన్నింటిలోనూ వ్యవసాయం జరుగుతుంది. ఇన్ని భూముల్ని కబళిస్తూ నిర్మాణం కాబోతున్న ఈ రోడ్డు సృష్టించే విధ్వంసం అంతా ఇంతా కాదు. ఈ రోడ్డు నిర్మాణం గురించి రాష్ట్ర అసెంబ్లీలో చర్చించలేదు, క్యాబినెట్ సమావేశాలలో చర్చకు రాలేదు, గ్రామాలలో ప్రజలకు గ్రామసభల్లో సమాచారం అందించలేదు. రెవెన్యూ అధికారులు కనీసం మండల కేంద్రాలలో దానిపై అవగాహన, సమాచార కార్యక్రమాలు నిర్వహించలేదు. గత డిసెంబర్ నెలలో తెలుగు దినపత్రికలో జిల్లా కలెక్టర్లు ప్రచురించిన 'భూసేకరణ' నోటీసును గ్రామాలలో ఉన్న చదువుకున్న యువకులు, చిన్న రాజకీయ నాయకులు చూసి తమ గ్రామాల పేర్లున్నాయని, కొందరు గ్రామస్థుల పేర్లు కనబడుతున్నాయని తెలుపడంతో రైతులు భయాందోళనల్లో మునిగిపోయారు. ఆఫీసుల చుట్టూ పరుగెత్తి సమాచారం తెలుసుకున్నారు. భూసేకరణ నోటీసుల్లో పేర్లు ప్రకటించిన రైతులు అభ్యంతరం తెలపాలని తెలుసుకుని, భోనగిరి మండలంలోని ఏడు గ్రామాల రైతులు అభ్యంతరాలు లిఖితపూర్వకంగా భోనగిరి – యాదాద్రి కలెక్టర్ ఆఫీసులో సమర్పించారు. అభ్యంతరాలకు వివరణ, సమాధానం ఏదైనా అధికారుల నుంచి లభిస్తుందేమో అని పలుమార్లు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వాకబు చేశారు. కాని ఏ అధికారి కూడా రైతుల అభ్యంతరాలకు వివరణ గాని, అసలు రోడ్డు ఎందుకు అవసరమో గాని తెలుపలేదు. మానవ హక్కుల వేదికకు చెందిన కార్యకర్తలు భోనగిరి మండలంలోని గ్రామాల్లో పర్యటించి భూసేకరణ జరుగుతున్న తీరు గురించి వివరాలు సేకరించారు. ఈ మండలంలోని గ్రామాల ప్రజలు ఆగ్రహంతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. భూసర్వేకు అధికారులు వచ్చినప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున భూసేకరణ, సర్వేకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. భోనగిరి%--%రాయగిరి రోడ్డుపై వాళ్లు సేకరించిన పాలను కుమ్మరించారు. వాళ్ల భూముల్లో పండే కూరగాయలు, ఆకుకూరలు తెచ్చి రోడ్డుపై కుప్పలుగా పోశారు. అయినా అధికారులు ఇవేవీ పట్టించుకోకుండా నిర్బంధ పద్ధతులలో భూసర్వే నిర్వహించారు. జనవరి మాసంలో సర్వే కోసం వచ్చినపుడు రాయగిరి గ్రామంలో రైతులందరినీ బలవంతంగా పోలీసులు ఇళ్లలోంచి తీసుకెళ్లి పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టారు. దాదాపు వందమంది పోలీసులు గ్రామంలో బీభత్సం సృష్టించారు. ఆడవాళ్లు గుంపులుగా ఏర్పడి రెవెన్యూ అధికార్లను ఆపడానికి ప్రయత్నిస్తే పోలీసులు పెద్ద తాళ్లను స్త్రీల గుంపుల చుట్టూ చుట్టి వారిని కదలకుండా నివారించారు. కొందరు మహిళలను బలవంతంగా పోలీసు వాహనాల్లో కూర్చోబెట్టారు. ఎర్రంబెల్లి గ్రామంలో కూడా 20 మంది రైతులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి, స్త్రీలు ఇంట్లో నుంచి బయటకు రాకుండా నివారించి పోలీసుల సహాయంతో సర్వే నిర్వహించారు. ఈ మండలంలోని గ్రామాల్లో ఇప్పటికే మూడుసార్లు రైతుల దగ్గర నుంచి భూమి సేకరించారు. జాతీయ రహదారి–163 నిర్మిస్తున్నప్పుడు 98 ఎకరాలని భూమి సేకరించారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ వేసినప్పుడు మూడు ఎకరాల భూమిని సేకరించారు. మల్లన్నసాగర్ నుంచి బస్వాపూర్ ద్వారా సూర్యాపేటకు వెళ్లే కాళేశ్వరం లింకు కాలువకు కొన్ని భూములను ఈ రైతులు కోల్పోయారు. గౌస్ నగర్‌లోని రైతులు ఆలేరు వాగుకు లింకు చేసే మూసీ కాలువకు కొంత భూమిని ఇచ్చారు. ఒకటి కంటే ఎక్కువ పర్యాయాలు ఒక వ్యక్తి నుంచి భూసేకరణ చేయడం, ఐక్యరాజ్యసమితి, మానవహక్కుల ప్రకరణకు విరుద్ధం. ఇటువంటి భూసేకరణ చేపట్టరాదనే అంతర్జాతీయ ఒడంబడికపై భారత ప్రభుత్వం సంతకం కూడా చేసింది. ఈ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ చట్ట విరుద్ధంగా, నిర్బంధ పద్ధతుల్లో జరుగుతోంది. రోడ్డు నిర్మాణ దిశ గురించి ప్రజలకు సమాచారం ఇవ్వలేదు. ఈ ప్రాంతంలో రెండుసార్లు అలైన్‌మెంట్ మార్చారు. మొదటిసారి జారీ చేసిన గెజిట్‌లో రోడ్డు మాటకొండూరు గ్రామం పక్క నుంచి వెళ్లాలి. అక్కడ ఆలేరు ప్రజాప్రతినిధికి భూములున్నాయని, వాటిలో వెంచర్లు అభివృద్ధి చేశారని, అందువల్లనే అలైన్‌మెంట్ మార్చి రెండవ గెజిట్ ప్రకటన వచ్చిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రెండవసారి కూడా గెజిట్‌లో ఉన్న కొన్ని గ్రామాలను మినహాయించారని, భోనగిరి ప్రజాప్రతినిధి భూములకు నష్టం రాకుండా చూడడానికి ఈ మార్పు జరిగిందని ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. రాయగిరి పక్కన ఉన్న ప్రభుత్వ భూమి లోంచి రోడ్డు వేసే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. అయితే ప్రభుత్వ భూమిని తాకకుండా తమ గ్రామాల్లోంచి రోడ్డు అభివృద్ధి జరిగితే, భవిష్యత్తులో విలువ పెరగడం వల్ల ప్రభుత్వమే లాభసాటిగా తమ భూములు అమ్ముకోవచ్చని ప్రజలు అంటున్నారు. ఈ గ్రామాల్లో 25 ఎకరాలకు మించి భూమి కలిగిన రైతులు లేరు. ఎక్కువ మంది ఏడెనిమిది ఎకరాల లోపు భూమి కలిగిన వారే. మూడు తడవలు భూములు కోల్పోయిన కుటుంబాలలో కొందరికి భూమి గుంటల విస్తీర్ణంలో ఉంది. ఇప్పుడు ఆ భూమిని కోల్పోతే జీవనం సాగించేదెట్లా? అని రైతు కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయి. ఇది ఇలావుండగా, ఇంకో విషయం కూడా రైతులను ఆవేదనకు గురి చేస్తున్నది. 2017లో ప్రభుత్వం యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటిడిఎ)ని ఏర్పరచి ఈ ప్రాంత అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్‌ను ప్రకటించింది. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి తెలంగాణలో తిరుపతి లాంటి దేవాలయాభివృద్ధిని చేయాలన్న ముఖ్యమంత్రి అభీష్టం మేరకు ఈ మాస్టర్ ప్లాన్ తయారుచేశారు. ఈ ప్లాన్ ప్రకారం యాదగిరిగుట్ట చుట్టూ ఉన్న తొమ్మిది గ్రామాల నుంచి 12,220 ఎకరాల భూసేకరణ చేపడతారు. అందులో 1390 ఎకరాల భూమిని ప్రత్యేక అభివృద్ధి జోన్ కోసం, 2015 ఎకరాల విస్తీర్ణాన్ని నగరంలో గృహ నిర్మాణాల జోన్‌గా ప్రకటిస్తారు. రాయగిరి చెరువు పక్క నుంచి ధరపల్లి, యాదగిరిపల్లి, సైదాపూర్ మీదుగా ఆరు కిలోమీటర్ల రింగురోడ్డు నిర్మాణం ప్రతిపాదన కూడా ఉంది.

# రియలెస్టేట్ కోసమే 'రీజినల్ రింగ్ రోడ్'!



హైదరాబాద్ నగరం చుట్టూ 2007లో నిర్మించిన జవహర్‌లాల్ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40కి.మీ. దూరంలో 340 కి.మీ. పొడవైన 'రీజినల్ రింగ్ రోడ్డు' నిర్మాణ పనులను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రాంతీయ వలయ రహదారి కేంద్ర ప్రభుత్వం 'భారత్ మాతా పరియోజన' పథకం మొదటి ఫేజ్‌లో భాగంగా నిర్మాణం కాబోతుంది. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఏడు జిల్లాలు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భోనగిరి, నల్లగొండ, వికారాబాద్ గుండా చౌటుప్పల్ దగ్గర భోనగిరి నుంచి వచ్చే రోడ్డు కలుస్తుంది. ఈ జిల్లాలలోని 25 చిన్న పట్టణాలు, దాదాపు 300 గ్రామాలు ఈ రింగ్ రోడ్డు వల్ల ప్రభావితమవుతాయి. 100 మీటర్ల వెడల్పుతో నిర్మాణం కాబోతున్న ఈ రోడ్డును ఆరు లేదా ఎనిమిది వరుసల రోడ్డుగా తయారుచేస్తారట. హైదరాబాద్‌కు ఉత్తర భాగాన రాబోతున్న ఈ రోడ్డు నర్సాపూర్, ప్రజ్ఞాపూర్, గజ్వేల్, యాదాద్రి, భోనగిరి మీదుగా చౌటుప్పల్‌కు 158 కి.మీ. దూరం సాగి సంగారెడ్డి దగ్గర రోడ్డు వలయం పూర్తి చేసుకుంటుంది. ఈ రోడ్డు వేయడానికి హైదరాబాద్‌కు ఉత్తర భాగాన 1852 ఎకరాల భూమి, దక్షిణ భాగాన దాదాపు రెండువేల ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించవలసి ఉంటుంది. మొత్తం భూసేకరణలో ప్రభుత్వం నుంచి వాడుకునేది అతితక్కువగా ఉంది. రైతుల నుంచి సేకరించడానికి ప్రక్రియ ప్రారంభించిన భూమి అంతా కూడా చిన్న, సన్నకారు రైతుల భూమిబీ ఈ భూములన్నింటిలోనూ వ్యవసాయం జరుగుతుంది. ఇన్ని భూముల్ని కబళిస్తూ నిర్మాణం కాబోతున్న ఈ రోడ్డు సృష్టించే విధ్వంసం అంతా ఇంతా కాదు. ఈ రోడ్డు నిర్మాణం గురించి రాష్ట్ర అసెంబ్లీలో చర్చించలేదు, క్యాబినెట్ సమావేశాలలో చర్చకు రాలేదు, గ్రామాలలో ప్రజలకు గ్రామసభల్లో సమాచారం అందించలేదు. రెవెన్యూ అధికారులు కనీసం మండల కేంద్రాలలో దానిపై అవగాహన, సమాచార కార్యక్రమాలు నిర్వహించలేదు. గత డిసెంబర్ నెలలో తెలుగు దినపత్రికలో జిల్లా కలెక్టర్లు ప్రచురించిన 'భూసేకరణ' నోటీసును గ్రామాలలో ఉన్న చదువుకున్న యువకులు, చిన్న రాజకీయ నాయకులు చూసి తమ గ్రామాల పేర్లున్నాయని, కొందరు గ్రామస్థుల పేర్లు కనబడుతున్నాయని తెలుపడంతో రైతులు భయాందోళనల్లో మునిగిపోయారు. ఆఫీసుల చుట్టూ పరుగెత్తి సమాచారం తెలుసుకున్నారు. భూసేకరణ నోటీసుల్లో పేర్లు ప్రకటించిన రైతులు అభ్యంతరం తెలపాలని తెలుసుకుని, భోనగిరి మండలంలోని ఏడు గ్రామాల రైతులు అభ్యంతరాలు లిఖితపూర్వకంగా భోనగిరి –యాదాద్రి కలెక్టర్ ఆఫీసులో సమర్పించారు. అభ్యంతరాలకు వివరణ, సమాధానం ఏదైనా అధికారుల నుంచి లభిస్తుందేమో అని పలుమార్లు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వాకబు చేశారు. కాని ఏ అధికారి కూడా రైతుల అభ్యంతరాలకు వివరణ గాని, అసలు రోడ్డు ఎందుకు అవసరమో గాని తెలుపలేదు. మానవ హక్కుల వేదికకు చెందిన కార్యకర్తలు భోనగిరి మండలంలోని గ్రామాల్లో పర్యటించి భూసేకరణ జరుగుతున్న తీరు గురించి వివరాలు సేకరించారు. ఈ మండలంలోని గ్రామాల ప్రజలు ఆగ్రహంతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. భూసర్వేకు అధికారులు వచ్చినప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున భూసేకరణ, సర్వేకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. భోనగిరి–రాయగిరి రోడ్డుపై వాళ్లు సేకరించిన పాలను కుమ్మరించారు. వాళ్ల భూముల్లో పండే కూరగాయలు, ఆకుకూరలు తెచ్చి రోడ్డుపై కుప్పలుగా పోశారు. అయినా అధికారులు ఇవేవీ పట్టించుకోకుండా నిర్బంధ పద్ధతులలో భూసర్వే నిర్వహించారు. జనవరి మాసంలో సర్వే కోసం వచ్చినపుడు రాయగిరి గ్రామంలో రైతులందరినీ బలవంతంగా పోలీసులు ఇళ్లలోంచి తీసుకెళ్లి పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టారు. దాదాపు వందమంది పోలీసులు గ్రామంలో బీభత్సం సృష్టించారు. ఆడవాళ్లు గుంపులుగా ఏర్పడి రెవెన్యూ అధికార్లను ఆపడానికి ప్రయత్నిస్తే పోలీసులు పెద్ద తాళ్లను స్త్రీల గుంపుల చుట్టూ చుట్టి వారిని కదలకుండా నివారించారు. కొందరు మహిళలను బలవంతంగా పోలీసు వాహనాల్లో కూర్చోబెట్టారు. ఎర్రంబెల్లి గ్రామంలో కూడా 20 మంది రైతులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి, స్త్రీలు ఇంట్లో నుంచి బయటకు రాకుండా నివారించి పోలీసుల సహాయంతో సర్వే నిర్వహించారు. ఈ మండలంలోని గ్రామాల్లో ఇప్పటికే మూడుసార్లు రైతుల దగ్గర నుంచి భూమి సేకరించారు. జాతీయ రహదారి–163 నిర్మిస్తున్నప్పుడు 98 ఎకరాలని భూమి సేకరించారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ వేసినప్పుడు మూడు ఎకరాల భూమిని సేకరించారు. మల్లన్నసాగర్ నుంచి బస్వాపూర్ ద్వారా సూర్యాపేటకు వెళ్లే కాళేశ్వరం లింకు కాలువకు కొన్ని భూములను ఈ రైతులు కోల్పోయారు. గౌస్ నగర్‌లోని రైతులు ఆలేరు వాగుకు లింకు చేసే మూసీ కాలువకు కొంత భూమిని ఇచ్చారు. ఒకటి కంటే ఎక్కువ పర్యాయాలు ఒక వ్యక్తి నుంచి భూసేకరణ చేయడం, ఐక్యరాజ్యసమితి, మానవహక్కుల ప్రకరణకు విరుద్ధం. ఇటువంటి భూసేకరణ చేపట్టరాదనే అంతర్జాతీయ ఒడంబడికపై భారత ప్రభుత్వం సంతకం కూడా చేసింది. ఈ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ చట్ట విరుద్ధంగా, నిర్బంధ పద్ధతుల్లో జరుగుతోంది. రోడ్డు నిర్మాణ దిశ గురించి ప్రజలకు సమాచారం ఇవ్వలేదు. ఈ ప్రాంతంలో రెండుసార్లు అలైన్‌మెంట్ మార్చారు. మొదటిసారి జారీ చేసిన గెజిట్‌లో రోడ్డు మాటకొండూరు గ్రామం పక్క నుంచి వెళ్లాలి. అక్కడ ఆలేరు ప్రజాప్రతినిధికి భూములున్నాయని, వాటిలో వెంచర్లు అభివృద్ధి చేశారని, అందువల్లనే అలైన్‌మెంట్ మార్చి రెండవ గెజిట్ ప్రకటన వచ్చిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రెండవసారి కూడా గెజిట్‌లో ఉన్న కొన్ని గ్రామాలను మినహాయించారని, భోనగిరి ప్రజాప్రతినిధి భూములకు నష్టం రాకుండా చూడడానికి ఈ మార్పు జరిగిందని ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. రాయగిరి పక్కన ఉన్న ప్రభుత్వ భూమి లోంచి రోడ్డు వేసే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. అయితే ప్రభుత్వ భూమిని తాకకుండా తమ గ్రామాల్లోంచి రోడ్డు అభివృద్ధి జరిగితే, భవిష్యత్తులో విలువ పెరగడం వల్ల ప్రభుత్వమే లాభసాటిగా తమ భూములు అమ్ముకోవచ్చని ప్రజలు అంటున్నారు. ఈ గ్రామాల్లో 25 ఎకరాలకు మించి భూమి కలిగిన రైతులు లేరు. ఎక్కువ మంది ఏడెనిమిది ఎకరాల లోపు భూమి కలిగిన వారే. మూడు తడవలు భూములు కోల్పోయిన కుటుంబాలలో కొందరికి భూమి గుంటల విస్తీర్ణంలో ఉంది. ఇప్పుడు ఆ భూమిని కోల్పోతే జీవనం సాగించేదెట్లా? అని రైతు కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయి. ఇది ఇలావుండగా, ఇంకో విషయం కూడా రైతులను ఆవేదనకు గురి చేస్తున్నది. 2017లో ప్రభుత్వం యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటిడిఎ)ని ఏర్పరచి ఈ ప్రాంత అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్‌ను ప్రకటించింది. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి తెలంగాణలో తిరుపతి లాంటి దేవాలయాభివృద్ధిని చేయాలన్న ముఖ్యమంత్రి అభీష్టం మేరకు ఈ మాస్టర్ ప్లాన్ తయారుచేశారు. ఈ ప్లాన్ ప్రకారం యాదగిరిగుట్ట చుట్టూ ఉన్న తొమ్మిది గ్రామాల నుంచి 12,220 ఎకరాల భూసేకరణ చేపడతారు. అందులో 1390 ఎకరాల భూమిని ప్రత్యేక అభివృద్ధి జోన్ కోసం, 2015 ఎకరాల విస్తీర్ణాన్ని నగరంలో గృహ నిర్మాణాల జోన్‌గా ప్రకటిస్తారు. రాయగిరి చెరువు పక్క నుంచి ధరపల్లి, యాదగిరిపల్లి, సైదాపూర్ మీదుగా ఆరు కిలోమీటర్ల రింగురోడ్డు నిర్మాణం ప్రతిపాదన కూడా ఉంది. ఈ మాస్టర్ ప్లానులో రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రాయగిరి గ్రామం కూడా ఉంది. ఈ రోడ్డులో భూములు పోగా ఏమైనా భూమి మిగిలితే దాన్ని యాదగిరి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం సేకరిస్తుంది. ప్రజల్లో ఉన్న భయాలు, అనుమానాలు, దినదినం కమ్ముకొస్తున్న ప్రమాదంలో వాళ్ల జీవితాలు విధ్వంసం అవుతాయనే ఆవేదన లోంచి వచ్చే సందేహాలకు అధికారులు గాని, ప్రజలచే ఎన్నికోబడి అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు గాని ఏమీ సమాధానం చెప్పడం లేదు. కొంచెం రాజకీయ పరిజ్ఞానం ఉన్న పెద్ద మనుషులు ఇంకో విషయం కూడా చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నార్కెట్‌పల్లి–వలిగొండ–భోనగిరి–తుర్కపల్లి–గజ్వేల్‌కు ఒక రోడ్డు పథకం ఉందని, అందుకోసం భూసేకరణ కూడా జరిగిందని, ఇప్పుడు మామూలుగా ఉన్న ఆ రోడ్లను వెడల్పు చేసి, నల్లగొండ, భోనగిరి, మెదక్ జిల్లాలకు అనుసంధానం చేయవచ్చు అంటున్నారు. వెబ్‌సైట్‌లో చెప్పినట్టుగా ఇదివరకే నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డుకు 40 కి.మీ. దూరంలో ఈ రోడ్డు నిర్మాణం జరగడం లేదు. అన్ని వైపుల కూడా 30 కి.మీ. లోపు నుండే ఈ రోడ్డు వస్తుంది. నిజానికి ఇదివరకే నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు అన్ని జిల్లాల రోడ్లకు, ఆ జిల్లాల్లో ఉన్న చిన్న పట్టణాలకు రోడ్లు నిర్మాణం చేసి అనుసంధానం చేశారు. ఇప్పుడు ఈ రోడ్డు అసలు అవసరమే లేదని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల, రాజకీయ నాయకుల ప్రయోజనం కోసమే ఈ రోడ్డు నిర్మాణం జరగబోతోందని ప్రజలు ఆగ్రహంతో చెబుతున్నారు.

# లీకుల సర్కారును గద్దెదించుదాం!

చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో నిరుద్యోగులకు భరోసా కార్యక్రమంలో భాగంగా వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతను కలిసి మాట్లాడే అవకాశం లభించింది. అక్కడ ఒక్కొక్కరిదీ ఒక్కొక్క కన్నీటి గాథ. అందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్న వారే. ఉద్యోగం వస్తే పెళ్లి చేసుకుందామని ఒకరు, ఇంటి వద్ద ఉన్న చెల్లెను అత్తగారింటికి పంపాలని ఇంకొకరు, అప్పుల బాధలు పోవాలని మరొకరు, మంచి ఇల్లు కట్టుకోవాలని మరొకరు... ఇలా కోటి ఆశలతో పల్లెల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చి, అరకొర వసతులతో రోజుకు పది గంటలు కష్టపడి చదివితే, ఈ దిక్కుమాలిన ప్రభుత్వం ఆ యువకుల బతుకులను లీకేజీల కుట్రతో బుగ్గిపాలు చేసింది. ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉందంటే ఒక వ్యక్తి 100 నంబరుకు డయల్ చేసి ఫిర్యాదు చేసేంతవరకు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోలేని దుస్థితిలో ఆ కమిషన్ చైర్మన్ ఉన్నారు. మార్చి 11న ఒక వ్యక్తి పోలీసులకు ఫోన్ ద్వారా పేపర్ లీకేజీ గురించి చెప్పాడు. పోలీసులు కమిషన్ అధికారులకు చెప్పారు. కమిషన్ అధికారులు వెంటనే జరగబోయే పరీక్షలు రద్దు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో ఒక ఫిర్యాదు ఇచ్చి మాకేం తెలియదన్నట్టుగా వ్యవహరించారు. కమిషన్ ఆఫీసులో పనిచేసే ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి, మొత్తం చేసింది ఈ ఇద్దరే అన్నట్లుగా నమ్మిస్తున్నారు. కానీ పేపర్ లీకేజి కావడానికి అసలైన సూత్రధారులు, పాత్రధారులు ఆ కమిషన్ చైర్మన్, బోర్డు సభ్యులు. ఎందుకంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగ నియామక ప్రశ్నాపత్రాన్ని రూపొందించి, భద్రపరిచే బాధ్యతకు సంబంధించి సర్వహక్కులు కమిషన్ చైర్మన్‌కు మాత్రమే ఉన్నాయి. అలాంటప్పుడు పేపర్లు భద్రపరిచే కాన్ఫిడెన్షియల్ గదికి ఇతరులు ఎలా వెళ్లారు? కంప్యూటర్ యాక్సెస్ వారికి ఎలా లభించింది. చైర్మనుకు తెలియకుండా ఇది ఎలా సాధ్యం? ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి అనే నిందితులు చెబుతున్నట్లు పాస్వర్డ్ దొంగిలించడం, వారికి ఐపి అడ్రస్ తెలుసని చైర్మన్ చెప్పడం ఇవన్నీ కట్టుకథలుగా అనిపిస్తున్నాయి. అంతేగాక, బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తర్వాత పోలీసులు అనుమానితులను విచారిస్తుంటే, చైర్మన్ ఈ నెల 13న పోలీసు సైబర్ సెక్యూరిటీ విభాగం నిపుణులతో ఎలా మీటింగ్ జరిపారు? ఆ సమయంలో కేసుకు సంబంధించిన ప్రధాన ఆధారాలను చెరిపేసి ఉంటారని ఎందుకు అనుకోకూడదు. చైర్మన్ జనార్దన్ రెడ్డి 14వ తేదీన మీడియా ముందుకు వచ్చిన ప్రవీణ్‌కు గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో 103 మార్కులు వచ్చిన మాట వాస్తవమే కానీ, డబుల్ బబ్లింగ్ వల్ల పాసవ్వలేదని, అతనే టాపర్ కాదని, అతని కంటే ఎక్కువ మార్కులు వచ్చినవారు ఇంకా ఉన్నారని చెప్పారు. కానీ ప్రవీణ్‌తో పాటు కమిషన్‌లో పనిచేసే ఇంకా చాలామంది ఆ పరీక్ష రాశారని ఎందుకు చెప్పలేదు? వారందరు కూడా ఇలాగే 100కు పైగా మార్కులు సంపాదించారు. వారు కూడా బబ్లింగ్‌లో తప్పు చేయడం వల్ల పాస్ కాలేదు. అయితే ఇక్కడ వాస్తవం ఏందంటే తప్పుగా బబ్లింగ్ చేసింది అభ్యర్థులు కాదు, కమిషన్ సభ్యులే. ఎందుకంటే వంద మార్కులు తెచ్చుకున్నవారు ఎవరూ, హాల్ టికెట్ దగ్గర తప్పు చేయరు. లీకేజి విషయం బయటపడితే వీరంతా పాసయ్యారని తేలితే అసలు కథ బయటపడుతుందని కమిషన్ సభ్యులే ఈ అభ్యర్థుల ఓఎమ్ఆర్ షీట్ పేపర్లను డబుల్ బబ్లింగ్ చేశారు అనేది స్పష్టంగా అర్థమవుతుంది. ఇంకో విషయం ఏంటంటే సొంత కూతురికి తాను పదవిలో ఉన్నప్పుడు పరీక్ష రాయకూడదని చెప్పిన చైర్మన్, సొంత ఆఫీసులో పనిచేసే వ్యక్తులకు సెలవులు తీసుకోకుండా పరీక్ష రాసే అవకాశం ఎలా ఇచ్చారు? కాబట్టి ఇదంతా కమి షన్ చైర్మన్, బోర్డు సభ్యుల కనుసన్నల్లోనే జరిగిందని అర్థమవుతుంది. దీనంతటి వెన కాల రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారన్న నిజం రోజురోజుకు బలపడుతుంది. ఎందుకంటే ప్రస్తుత పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి తన ఐఏఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసిన మరుసటి రోజే కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే పదేళ్ళ నుంచి ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓఎస్డీగా పనిచేసే అధికారి మేనబావ కమిషన్ సభ్యులుగా ఉన్నారు. మరికొందరు కమిషన్ సభ్యులు కూడా ముఖ్యమంత్రి ద్వారానే నియామకమయ్యారు. ముప్పై లక్షలమంది నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు భద్రపరిచే విధిలో విఫలం చెందిన చైర్మన్‌ను ఇప్పటిదాకా బాధ్యుడిని చేసి అదుపులోకి తీసుకొని విచారించలేదు. ఒకవేళ చైర్మన్ జనార్దన్ రెడ్డి స్థానంలో పేద వర్గాలకు, అణచివేయబడ్డ కులాలకు చెందిన వారు ఉంటే పరిస్థితి ఎలా ఉండే ది? ముందుగా చైర్మన్‌ను, బోర్డు సభ్యులను తొలగించాలి. భవిష్యత్‌లో జరుగబోయే పరీక్షలన్ని నూతన బోర్డు ఆధ్వర్యంలోనే జరపాలి. అప్పటివరకు నిరుద్యోగ యువతకు నష్టపరిహారంగా ముఖ్యమంత్రి వద్ద ఉన్న ప్రత్యేక అభివృద్ధి నిధి నుండి ఒక్కొక్కరికి50 వేలు అందజేయాలి. ఇంకా అభ్యర్థులకు మెటీరియల్, స్టడీ హాల్, రీడింగ్ రూం, ఉచి త భోజనం,వసతి సౌకర్యాలను ప్రభుత్వమే కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్నది.

## వేమూరి బలరామ్ 'స్వాతి చినుకులు' గ్రంథానికి లక్ష్మి నారాయణ జైనీ జాతీయ. సాహిత్య పురస్కారం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకులు, నవలా రచయిత డా ప్రభాకర్ జైనీ తన తండ్రి గారి పేరుతో ఇస్తున్న 'లక్ష్మీనారాయణ జైనీ జాతీయ పురస్కారం' ఈ సంవత్సరం 'స్వాతి' సంస్థల అధినేత వేమూరి బలరామ్ రాసిన 'స్వాతి చినుకులు' గ్రంథానికి ఇస్తున్నారు. ఈ పురస్కార సభ మార్చి 30న గురువారం సాయంత్రం విజయవాడ, గాంధీనగర్ లోని హెూటల్ ఐలాపురం ఏసీ ఆడిటోరియంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నారు. ఈ పురస్కారానికి లక్ష రూపాయల నగదుతో రచయితను ఘనంగా సత్కరిస్తారు. ఇదే వేదికపై శ్రీమతి విజయలక్ష్మీ జైనీ నిర్మాతగా, డాక్టర్ ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో రూపొందించనున్న 'స్వాతి బలరామ్... అతడే ఒక సైన్యం' బలరామ్ గారి బయోపిక్ చిత్రం షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆడియో సీడీని సి.సి.ఎల్ఏ అడిషనల్ కమిషనర్ ఎఎండి ఇంతియాజ్ ఆవిష్కరిస్తారు.

## పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి: గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజేష్ కుమార్ రవాణా వసతులు లేని ఏరియాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సు సర్వీసులు పదో తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థి ,విద్యార్థినీలకు ఆర్టీసీ ఉచిత రవాణా సేవలు అందిస్తుందని, రవాణా వసతులు లేని ప్రాంతాల్లోని పాఠశాలలకు ప్రత్యేక బస్సులను ఉచితంగా ఏర్పాటు చేస్తామని గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజేష్ కుమార్ తెలియజేశారు. ఆయన కార్యాలయంలో మేనేజర్ రాజేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గుడివాడ పరిసర ప్రాంతాల్లో రవాణా వసతులు తక్కువగా ఉండే మోపర్రు, చిగురుకోట, దోసపాడు తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే ఉచితంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఇవి కాక హాల్ టికెట్ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షలు ముగిసే వరకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని మేనేజర్ రాజేష్ తెలిపారు. రవాణా వసతులు లేని పాఠశాలలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే, అవసరమైన చోట్ల ఉచితంగా బస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రవాణా సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పరీక్షలు బాగా రాయాలన్నారు.

## పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా తక్షణమే పూర్తి చేయాలి: గాదె



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 28: పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించుట మరియు నిర్వాసితులకు ఈరోజు వరకు కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఉండుట పై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 2 రోజుల నుంచి గుంటూరు కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్నటువంటి నిరసన దీక్షలో మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు పాల్గొన్నారు.గాదె మాట్లాడుతూ,ఈ పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి ఎంతో అవసరమైన ప్రాజెక్ట్ అయినప్పటికీ ఇప్పటివరకు పరిపాలించిన రాజకీయ పార్టీలు రాజకీయాల కోసం ఈ ప్రాజెక్టును వాడుకుంటుంది రాష్ట్రానికి జనాలకి మంచి చేయాలనే ఆలోచన లేకపోవడం ఈ రాష్ట్రం చేసుకున్నటువంటి దౌర్భాగ్యం గా పేర్కొనడం జరిగింది.అలానే ప్రాజెక్టు ఎత్తు తగ్గించడంవలన ఈ ప్రాజెక్టు ఉపయోగం లేని ప్రాజెక్టుగా మారుతుందని. కేవలం 90 టీఎంసీలు మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉండటం వలన గ్రావిటీ మీద కాలువలకు నీటి సరఫరా జరిగే అవకాశం తగ్గిపోతుంది ప్రస్తుత అధికార పార్టీ గతంలో ఉన్నటువంటి పార్టీలు కేవలం ఈ ప్రాజెక్టుని రాజకీయ నాయకులకు అక్రమ సంపాదన దోచిపెట్టే ఒక ప్రాజెక్టులాగ,వాడుకుంటున్నారు తప్ప రాష్ట్రం కోసం ప్రజల కోసం ఆలోచించట్లేదని పేర్కొనడం జరిగినది.కొన్ని దశాబ్దాల కల అయినటువంటి ఈ ప్రాజెక్టుని కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కోసం పూర్తి చేయకుండా ఆటంకాలు కల్పిస్తున్నారని అలానే భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పూర్తి చేయుట కొరకు ఏ పార్టీ ముందుకొచ్చిన ఆ పార్టీతో కలిసి రాష్ట్రం కోసం ప్రజల కోసం జనసేన పార్టీ ముందు ఉంటదని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు,శిఖా బాలు, మధు లాల్,ముమ్మలనేని సతీష్, నెల్లూరి రాజేష్,తన్నీరు గంగరాజు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ మైనార్టీ నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి.): నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్, అవినీతి, కుంభకోణాల గురించి వేం మాట్లాడితే వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గు చేటని టీడీపీ నేతలు మండిపడుడ్డారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడు తూ..... వైసీపీ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు.జగనన్న ఇళ్ల స్థలాలు అనేది పెద్ద స్కామని,ఇళ్ల పట్టాల పేరుతో పేదల దగ్గర లక్షలాది రూపాయలు వైసీపీ నాయకులు వసూళ్లు చేశారన్నారు.మహిళల్ని సైతం వేదించారని వాపోయారు. నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వడ్డీతో సహా చెల్లిస్తా మని టీడీపీ నేతలు హెచ్చరించారు.ముస్లింల రాజకీయ ఎదుగుదలకు చంద్రబాబు నాయుడు కృషి చేశారని గుంటూరు జిల్లా జడ్పీ చైర్మన్ గా జానీ మూన్ కు అవకాశం కల్పించారని, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు మేయర్ గా నూర్జహాన్ కు,అనంతపూర్ జెడ్పీ చైర్మన్గా చమన్ కు,లాల్ జాన్ బాషా కి ఎంపీ,ఆయన సోదరుడికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని, శాసనమండలి చైర్మన్గా షరీఫ్ కు అవకాశం కల్పించారని ముస్లింల రాజకీయ ఎదుగుదలకు కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీయని ఖాజావలి చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని టిడిపి మైనార్టీ నేతలు అన్నారు. శాసనమండలిలో మూడు రాజధానుల బిల్లు సమయంలో ముస్లిం కే పుట్టావా అని మహమ్మద్ షరీఫ్ ను అవమానించిన నీచమైన చరిత్ర వైసీపీ నాయకులదని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే అకాడమిక్ సంవత్సరానికైనా నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఐటిఐ కళాశాల,హాస్టల్, సద్భవనాలను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. షాదీ ఖానా రిపేర్ చేసి పేద ముస్లింలు వివాహం చేసుకోవడానికి సహకరించాలని,ముస్లిం షాది ఖానాకు డబ్బు ఖర్చు చేయడం మీకు ఇష్టం లేకపోతే టీడీపీ ప్రభుత్వంలో షాదీ ఖానా నిర్వహణకు ఎమ్మార్వోకు అప్పగించిన నిధుల నుంచి ఖర్చు చేయాలని సూచించారు. నరసరావుపేట నియోజకవర్గ ముస్లింలకు టీడీపీ ఏం చేసింది అని అడిగే ఖాజావలి నరసరావుపేటకు ఉత్తరాన ఉన్న ములకలూరు చెరువు వాగు గడ్డన నిలబడి చూస్తే మీ కనులకు పట్టిన నీలిపొర తొలగుతుందన్నారు.ములకలచెరువు గ్రామంలో 100 పడకల బాలికల వసతి గృహం,300 మంది విద్యార్థులకు ఐటిఐ కళాశాల పెద్దతురకపాలెం,చిన్నతురకపాలెంలో షాదీఖానాలు అగుపిస్తాయన్నారు.పేద ముస్లిం విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపడానికి రెసిడెన్షియల్ స్కూల్ సిబిఎస్ సిలబస్ తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మొట్టమొదట నందమూరి తారక రామారావు మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు.పెద్ద చెరువులో టీడీపీ హయాంలో సద్భావన భవనం ఒక కోటి 50 లక్షలతో నిర్మిస్తే దానిని మీరు ఇప్పటికి ఎందుకు వినియోగంలో తీసుకురాలేదో ముస్లిం సమాజానికి సమాధానం చెప్పాలన్నారు.రాజకీయాల్లో ఉన్నాం పదవులు ఇచ్చారనో,రాబోయే రోజుల్లో పదవులు ఇస్తారనో వైసీపీలో ఉన్న మైనార్టీ నాయకులు మాట్లాడితే మన ముస్లిం సమాజం హర్షించదని నాయకులు అన్నారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాబు,నాగూర్, ఖాసీం, కరిముల్లా, అలీ పాల్గొన్నారు.

## కర్లపాలెం మండలంలో వైఎస్ఆర్ ఆసరా సంబరాలు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 28: కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలం లోని నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ పరిధిలోని నల్లమోతు వారి పాలెం గ్రామంలోని మహిళా సంఘాలకు షుమారు ఒక కోటి అరవై లక్షల రూపాయలు అదేవిధంగా కొత్త నందాయ పాలెం గ్రామం లోని మహిళా సంఘాలకు షుమారు నలభై లక్షల రూపాయలు నిధులను వైఎస్ఆర్ ఆసరా కింద విడుదల చేసి మా సెగ్మెంట్ లోని గ్రామాల మహిళ ల అభివృద్ధి కి తోడ్పడుతున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సెగ్మెంట్ లోని లబ్ధిదారులు అయిన మహిళలు అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసిన నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. అంతే కాకుండా అర్హత కలిగిన ప్రతి మహిళకు లబ్ది చేకూర్చే విధంగా పని చేస్తున్న కర్లపాలెం మండలం డ్వాక్రా సంఘాల అధికారులకు ఉద్యోగస్తులకు కూడా తమ సెగ్మెంట్ లోని మహిళా లబ్ధిదారులు అందరి తరపున ధన్యవాదాలు తెలియ జేశారు. లబ్ది పొందిన మహిళామణులు కు శుభాకాంక్షలు తెలియ జేసీ, ఇంత పెద్ద ఎత్తున మహిళలకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కు అండగా ఉంటున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రాబోవు కాలంలో ఇటు బాపట్ల నియోజకవర్గం లోనూ అదేవిధంగా రాష్ట్రం లోనూ కూడా ఆశీర్వదించాలని తాండ్ర సాంబశివరావు కోరారు. కార్యక్రమంలో వైసీపీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కుంటా రత్న బాబు, డ్వాక్రా సంఘాల జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మి, యానిమేటర్లు మరియు మహిళలు పాల్గొన్నారు.

## వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న నూజెళ్ల, చిరిచింతల గ్రామాల ప్రజలు



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి. తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము సమక్షంలో గుడివాడ రూరల్ మండలం నూజెళ్ళ, చిరుచింతల గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని వెనిగండ్ల రాము కార్యాలయంలో దాదాపు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి వెనిగండ్ల రాము కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరితో వెనిగండ్ల రాము మాట్లాడారు. పలువురు మహిళలు వైసిపి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలను వెనిగండ్ల రాము దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు ప్రారంభమయ్యాయని చెప్పారు. గుడివాడ రూరల్ మండలం నూజెళ్ల, చిరిచింతల గ్రామాలకు చెందిన 50 మంది గ్రామస్తులు తెలుగుదేశం పార్టీలో చేరారని, వీరందరికీ పార్టీలో సముచితస్థానం ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారని, ఇది శుభ పరిణామమని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి మహిళలే అండగా ఉంటూ వస్తున్నారని గుర్తు చేశారు. గుడివాడ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నానని, మహిళలు పెద్దఎత్తున పాల్గొంటూ మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. యువత కూడా తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులవుతున్నారని తెలిపారు. బాబు వస్తేనే జాబు వస్తుందని వారంతా బలంగా నమ్ముతున్నారని చెప్పారు. యువత కూడా తెలుగుదేశం పార్టీలోకి రావాలని వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ గుత్తా చంటి, టిడిపి నాయకులు చిట్టిబాబు, అడుసుమిల్లి లక్ష్మణరావు, గోగుళ్ళమూడి నాగరాజు, టి రామకృష్ణ, సింగవరపు కిషోర్, సింగవరపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో కనీస మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీలు కూడా లేవు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 28: జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పేదలందరికీ ఇల్లు అని నవరత్నాలు పాదయాత్రలో చెప్పి అధికారంలోకి వచ్చారు.బాపట్ల జగనన్న కాలనీలలో వారి కి సెంటున్నర స్థలం ఇచ్చి ఇల్లు కట్టమన్నారు.ఇల్లు కట్టటానికి కనీసం 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరికే పరిస్థితి లేదు.కార్పొరేట్ సంస్థలకు రియల్టర్లకు, వెంచర్ల వేసేవారికైతే ఇసుక ఎక్కడ నుండి దొరుకుతుంది.జగనన్న కాలనీలో అధికారుల ఒత్తిడితో కొంతమంది ఇల్లు నిర్మించుకున్నారు, కొంతమంది ఇల్లు నిర్మించుకునే పరిస్థితి లేక ఆర్థికంగా బాగా ఇబ్బంది పడుతున్నారు.అటువంటి వారి కైనా ప్రభుత్వం ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది.జగనన్న కాలనీలో కనీస మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీలు కూడా లేవు వెంటనే సంబంధిత అధికారులు జగనన్న కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

## ఈనెల 3 న ఛలో శృంగ వృక్షం పిలుపునిచ్చిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి.) ఈనెల 30 న చలో శృంగ వృక్షం పిలుపునిచ్చిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అరుణ కుమార్. మంగళవారం పల్నాడు జిల్లా నరసరావుపేట విచ్చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన జరుగుతుందని ఏ ప్రజలు అయితే మెజారిటీగా ఉంది ఈ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారో ఆ సామాజిక వర్గాల ప్రజల మీదే హత్యలు అత్యాచారాలు జరుగుతూ ఉంటే కనీసం మాట్లాడని దళిత ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాధనంతో మా హక్కులు మా చట్టాల పై చర్చించాల్సిన శాసనసభలో కూడా దళిత ఎమ్మెల్యేలపై దళిత ఎమ్మెల్యేల చేత దాడులు చేస్తూ చోద్యం చూస్తున్న ముఖ్యమంత్రి నిరంకుశ వైఖరి మారకుంటే గ్రాడ్యుయేట్ ఎన్నికలు అలాగే ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ఏ ఫలితాలు ఇచ్చాయో ఆ ఫలితాలు ప్రజాక్షేత్రంలో ప్రజలు ఈ అధికార పార్టీకి ఇవ్వబోతున్నారని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కాకినాడ జిల్లా తొండంగి మండలం శ్రుంగ వృక్షం గ్రామంలో జరిగిన నూకాలమ్మ జాతరలో ఒక దళితుడి కాలు మరో అగ్రవర్ణ వ్యక్తికి తగిలాడని విచక్షణారకంగా బీరు బాటిల్ తో దాడి చేసి హత్య చేసిన అక్కడ అగ్రవర్ణానికి చెందిన వ్యక్తులకు మద్దతుగా నిలిచిన మంత్రి దాడిశెట్టి రాజా మరియు పలువురు వ్యక్తుల పేర్లు తప్పించే ప్రయత్నం చేస్తూ కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఈ ప్రభుత్వంలో దళితులను చంపిన వారికి మంచి బహుమతులు మంత్రులు ఎమ్మెల్యేలు శాసనమండలి సభ్యులు ఇస్తున్నారని దానికి ఉదాహరణగా అనంతబాబు శాసనమండలి సభ్యులు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేస్తే జైలు చేసి బెయిల్ పై వచ్చిన వ్యక్తికి శాసనమండలిలో ఎటువంటి ఆదరణ అభిమానం ముఖ్యమంత్రితో సహా లభించిందో ప్రజలు చూశారని జైలు నుండి వచ్చేటప్పుడు ఏ విధంగా ఆ పార్టీ నాయకుల బహిరంగ ర్యాలీలతో ఏ విధంగా తీసుకువచ్చారో చూస్తే ఈ పార్టీలో హంతకులకు కిరాతకమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులకు ఏ విధమైన ఆదరణ ఉందో చెప్పవచ్చు కనుక శ్రుంగ వృక్షం గ్రామంలో హత్యకు గురైన రాము కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి ముద్దాయిల పై కఠిన తరమైన శిక్షలు పడేలా ప్రభుత్వం కృషి చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపునిస్తామని దీనిలో భాగంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకై ఈనెల 30న ప్రకటించిన చలో శ్రుంగ వృక్షం గ్రామానికి వేలాదిగా మాల సంఘాలు దళిత సంఘాలు అంబేద్కర్ వాదులు ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పట్టణ సెక్రటరీ మెడ బలిమి సాంబశివ, మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం జంగా సీతయ్య కట్ట వెంకటేష్ యడవల్లి ప్రభుదాస్ పాల్గొన్నారు...

## శివ నాగేంద్రం సేవలు మరువలేము: సెక్టార్ సూపర్వైజర్ పుష్పవల్లి



వేటపాలెం, మార్చి 28, ప్రజాపాలన : అంగన్వాడీ వర్కర్ గా, శివనాగేంద్రం చేసిన సేవలు మరువలేమని, వేటపాలెం వన్ సెక్టార్ సూప ర్వైజర్ ఎస్. పుష్పవల్లి ప్రశంసించారు. దేశాయిపేట సెక్టార్లో,సూపర్ వైజర్ పుష్పవల్లి, అంగన్వాడీ సిబ్బందితో కలిసి, పదవీ విరమణ చేస్తున్న అంగన్వాడి వర్కర్ ఏ.శివ నాగేంద్రంను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పవల్లి మాట్లాడుతూ, అంగనవాడి వర్కర్ గా శివ నాగేంద్రం తన పరిధిలో, గర్భవతులు, బాలింతలు,కిషోరీబాలికల పట్ల తీసుకున్న శ్రద్ధ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్వైజర్ ఎస్.పుష్పవల్లితో పాటు, అంగన్వాడి అధికారులు, సిబ్బంది, గర్భవతులు, బాలింతలు, కిశోరీ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి మాత్రమే ఓటు అడిగే హక్కుంది: ఎమ్మెల్యే గ్రంధి






భీమవరం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నందున నేడు ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా ఉందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైయస్సార్ ఆసరా పథకంలో భాగంగా మూడో విడత రుణమాఫీ వేడుకలు స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను గత మూడున్నర ఏళ్లలో 98 శాతానికి పైగా అమలుచేసి రాజకీయాల్లో విశ్వసనీయతను తిరిగి నెలకొల్పారని అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో అన్నివర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నవరత్న పథకాలను అమలు చేస్తూ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసే విధంగా ముఖ్యమంత్రి రూపకల్పన చేశారని అన్నారు. ప్రజల పనుల నిమిత్తం వాలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థలను ఏర్పాటుచేసి పరిపాలనను ఇంటి ముంగిటకు తీసుకొచ్చిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నిర్ణీత గడువులోగా అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఒక్క వైసిపి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రజల కోసం ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల మద్దతు కచ్చితంగా ఉందని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయంలో రాజకీయ పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు నిండుగా ఉన్నాయని పేర్కొన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఆయన హయంలో పేదలకు ఒక్క సెంటు భూమైనా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా రుణమాఫీ మూడో విడత కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం జరిగిందని భీమవరం మండలంలో మూడో విడత రుణమాఫీగా 1662 డ్వాక్రా సంఘాలకు రూ 17 కోట్ల 85 లక్షలు వేర నగదును జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి మహిళల పేరునే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ నమూనా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పీడీ ఎస్ ఎస్ ఎస్ వేణుగోపాల్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఎంపీడీవో రామచంద్ర ప్రభు, డిప్యూటీ తాసిల్దార్ గ్రంధి పవన్, ఏపిఎం యర్రంశెట్టి వేణుగోపాల్, మండల జెసిఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచులు రాట్నాల స్వామి, కోళ్ల బాలకృష్ణ, చిల్లే వెంకటేష్, నాగిడి నారాయణస్వామి, రామాని శివాజీ వర్మ, జల్లా కొండయ్య, తిరుమాని శ్రీనివాస్, ఆరేటి వెంకటసత్య వీరస్వామి నాయుడు, పలువురు ఎంపీటీసీలు, కొట్టి కుటుంబరావు, కొప్పర్తి సత్యనారాయణ, నామన మహేష్, బాబు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి వైఎస్ జగన్: నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజకవర్గంలో 3వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా అక్కబిచెల్లెమ్మలకు 11,351 మంది సభ్యులకు 8,97,96,156/- చెక్కు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలలో భాగంగా వైయస్సార్ ఆసరా పథకం ద్వారా ది.11-04-2019 నాటికి స్వయం సహాయక సంఘాలకు రుణ మొత్తాన్ని 4 విడతల్లో రుణమాఫీ చేయుటకు నిర్ణయించింది, దీనిలో భాగంగా ఇప్పటి వరకు 3 విడతలలో స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీ నిధులు నేరుగా లబ్ధిదారులు ఖాతాలో జమ చేయడం జరిగినది. పట్టణ పేదరికం నిర్మూలన సంస్థ (మెప్మా) నరసరావుపేట పురపాలక సంగం నందు 1190 స్వయం సహాయక సంఘాలు వైయస్సా ఆసరా పథకాన్ని పొందటకు అర్హత కలిగి ఉన్నాయి. 1190 స్వయం సహాయక సంఘాల్లో ని 11,351 మంది సభ్యులకు 8,97,96,156/- కోట్లు చెక్కు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది, ఇప్పటి వరకు 3 విడతల్లో మొత్తం 1190 స్వయం సహాయక సంఘాలకు 26.86 కోట్లు స్వయం సహాయక సంఘాలకు జమ చెయ్యటమైనది. నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్ కు భారీగా తరలి వచ్చిన మహిళలు - కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ సంధర్భంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టడం హర్షణియ్యమని అన్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో సుమారు 20 వేల కోట్ల రూపాయలు ఒక్క వైఎస్ఆర్ ఆసరా కొసం కేటాయించడం చరిత్రలో లిఖించదగిన అంశంగా పేర్కొన్నారు. గతలో తెలుగుదేశం ప్రభుత్వాలు మహిళలను మోసం చేస్తే, ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక ఇబ్బందులలో సైతం మాట నెరవేర్చుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ని కొనియాడారు. ఇది సామాన్యమైన విషయం కాదని, నాయకుడి యెక్క విలువలకు, విశ్వసనియతకు ఇది నిదర్శమన్నారు. కుటుంబం నడపగల ఆలోచన శక్తి కేవలం మహిళలకు మాత్రమే ఉంటుందని గ్రహించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు, కుల, మత, వర్గ పార్టీ, ప్రాంతాలకు అతీతంగా ప్రతి మహిళకు చేయూతనందించారని అన్నారు. ఎవరికి ఒక్క పైసా లంచం లేకుండా ఇటువంటి గొప్ప సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ఒక వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే సాధ్యం అని అన్నారు. ప్రతి మహిళకు సొంత అన్నలా ఏదైతే వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళల శ్రేయస్సు కోసం శ్రమించారో. ఆయన తనయుడిగా నేడు వైయస్ జగన్ గారు ఆ ఆశయాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన పేదరిక నిర్మూలన కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి మెప్మా , మున్సిపల్ కమిషనర్, %ూఖణూ% చైర్మన్ మిట్టపల్లి రమేష్ , జిల్లా మరియు మండల ఉన్నతాధిరులు, డ్వాక్రా మహిళలు, వైయుస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, అన్ని శాఖల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు మరియు మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# నేటి గాంధీ ఆర్ ఆర్ నాగరాజన్ ని సహస్ర చండీ యాగంకి ఆహ్వానించిన పీఠాధిపతి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడలో ఏప్రిల్ 27 నుండి మే 3 తేదీ వరకు జరగనున్న సహస్ర చండీ యాగంకి హాజరు కావాలని మంగళవారం ఉదయం నిర్వాహకులు నేటి గాంధీ ఆర్ ఆర్ నాగరాజన్ కి ఆహ్వానం పలికారు. సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పక్కన ఉన్న శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు ఆధ్వర్యంలో సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంభాభిషేక మహొత్సవము జరుగుతున్న దరిమిలా ఈ యాగానికి రావాల్సిందిగా భావానిపురంలోని ఊర్మిళ నగర్ లోని గాంధీ ఆశ్రమానికి వచ్చిన పీఠాధిపతి నేటి గాంధీ ఆర్ ఆర్ నాగరాజన్ కి కరపత్రాలు అందించారు. అలాగే నేటి గాంధీకి శాలువా, అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కరుమారి దాసుతో పాటుగా బంగారు భారతి,పీఠం ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్, నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ,నవమల్లెతీగ సాహిత్యం మాస పత్రిక సీనియర్ సబ్ ఎడిటర్సీహెచ్రాఘవేంద్రశేఖర్పాల్గొన్నా రు.

# పాఠశాల వార్షికోత్సవం



గోకవరం ప్రజా పాలన మార్చ్ 28: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి,తొమ్మదోవ తరగతి వార్షికోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీహెచ్ ఉషారాణి,పాఠశాల చైర్మన్ పీ చిన్ని లా ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ పీ చిన్ని మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో చక్కటి ప్రతిభ కనబర్చి మంచి మార్కులతో ఉత్తీర్ణులై మీ తల్లి తండ్రులకు,మన పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాల కు 12 వేల రూపాయలు విలువ గల జిరాక్స్ మిషన్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# బిజెపి నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా రంగిశెట్టి రామకృష్ణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు బిజెపి నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా రంగిశెట్టి రామకృష్ణ ను నియమించడం జరిగింది. మంగళవారం బిజెపిరాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాలకు కన్వీనర్ లను నియమిస్తూ ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ నరసరావుపేట అసెంబ్లీ నియోజక వర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని , నా ఈ నియమానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజులి కి జోనల్ ఇంఛార్జి వేటుకురి సూర్య నారాయణ రాజులి కి జిల్లా అధ్యక్షులు లి ఆలోకం సుధాకర్ బాబులి కి జిల్లా ఇంఛార్జి లి దాసం ఉమామహేశ్వర రాజులి కి , పలనాడు జిల్లా బిజెపి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.

# "సిపాయి విద్యా దీవెన"




ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి: ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం విద్యార్థులకు "సిపాయి విద్యా దీవెన" ప్రారంభించారు. ఏర్పేడు జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం సిపాయి విద్యా దీవెన విద్యార్థులకు అందజేశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 106 మంది విద్యార్థులకు సిపాయి విద్యా దీవెన అందించారు.పదవ తరగతి విద్యార్థులకు పెన్సిల్లు, పెన్నులు, ప్యాడ్లు ,ఎరేసర్లు, విద్యార్థులకు అందజేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులందరూ వారి తల్లిదండ్రుల యొక్క కష్టా నికి తగిన ఫలితాలను అందజేయాలని. మంచి రిజల్ట్స్ తేవాలని హైస్కూల్ యొక్క ఖ్యాతిని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల వైయస్సార్ ఇన్చార్జి కిషోర్ రెడ్డి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని సునీత, వన్నెకుల క్షత్రియ సంఘం నాయకులు తిరుమలరెడ్డి, గోపాల్, సిఆర్పి ముని ,ఏర్పేడు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు నల్ల పాలెం శివయ్య, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ నల్లపాలెం సాంబయ్య మొదలగు వారు పాల్గొన్నరు.

# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 25 మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటుచేసిన ఎంపీ కేశినేని నాని



జగ్గయ్యపేట మార్చి 28 ప్రజా పాలన ప్రతినిధి నియో జకవర్గ అభివృద్ధి మరియు నియోజకవర్గ ప్రజల త్రా గునీటి సమస్య పరిష్కారం కొరకు 25 మంచినీటి ట్యాంకర్లను 62లక్షల 50 వేల రూపాయల నిధులను కేటాయించిన విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)చేసినట్లు మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రా జ గోపాల్ తాతయ్య ఒక ప్రకటనలో తెలిపారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల అవసరాల నిమిత్తం నియోజ కవర్గంలో పెద్ద మొత్తంలో 25 వాటర్ ట్యాంకులను మంజూరు చేసిన ఎంపీ కేశినేని శ్రీనివాస్ నానికి ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారుఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించినప్పటి నుండి వై యస్సార్ వారికి అంతర్మదనం మొదలైనదని రేపు రా నున్నది తెలుగుదేశం పార్టీ అని వచ్చిన తర్వాత ఎవ రిని వదిలేది లేదు అని, దోషులను శిక్షించడం జరుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలోవడ్లమూడి రాం బాబు, ఆవుల రామారావు, కస్తుర్తి శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు, రావూరి విశ్వనాథం, మొల కృ ష్ణారావు, ఏపూరి నాగ శీను, షేక్ సుభాని, మన్నే నా రాయుణరావు, శివరాం, భూమన.నరసింహారావు, పారుపల్లి.రాధాకృష్ణ, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# కోట నిరాహార దీక్ష



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి: ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఇన్చార్జి వినుతకోట నిరాహార దీక్ష చేపట్టారు. గత కొన్ని రోజులుగా చిందేపల్లి గ్రామ ప్రజలు రహదారి కోసం ఈసీఎల్ కంపెనీ నుంచి ఎదుర్కొంటున్న ఇబ్బందులకు గాను శ్రీకాళహస్తి నియోజకవర్గంజనసేన పార్టీ ఇన్చార్జి వినుతకోట, చంద్రబాబుముందుకు వచ్చి నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ మరియు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ పొన్న ,చిత్తూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు కృష్ణయ్య, ఆనంద్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వినీత కోట మాట్లాడుతూ చిందేపల్లి గ్రామ ప్రజలకు రహదారి వదిలేంతవరకు నిరాహార దీక్ష చేపడతామని మా ఆరోగ్య పరిస్థితి క్షీణించిన సరే ఇంతటితో వదిలేది లేదని ఈ రహదారిని సాధిస్తామని తెలిపారు.

# శ్రీ దేవి కరుమారి అమ్మన్ సన్నిధిలో విజయవాడ ఏ డి సి పి (క్రైమ్) శ్రీమతి వెంకట రత్నం



విజయవాడ , ప్రజాపాలన ప్రతినిధి : సి వి సర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ వక్కనున్న స్వయంభూ శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో మంగళవారం ఉదయం విజయవాడ ఏ డి సి పి( క్రైమ్) శ్రీమతి వెంకట రత్నం ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు,అర్చకులు దీక్షితులు, పీఠం ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్, వెంకటేశ్వరరావు, మహిళలు ఆలయ మర్యాదలతో సంప్రదాయం ప్రకారం ఆమెకు ఘన స్వాగతం పలికారు.శాలువా, అమ్మవారి చీర ను కానుకగా సమర్పించారు.పూజారి దీక్షితులు వెంకట రత్నం గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి సి పి వెంకట రత్నం మాట్లాడుతూ అమ్మవారి ని దర్శించుకోవడం తాము ఎంతో అనిర్వచణీయ అనుభూతిని పొందామని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు శక్తి పీఠం వద్ద ఏప్రిల్ 27 నుండి మే 3 తేదీవరకు జరగనున్న సహస్ర చండీ యాగం వివరాలను ఏ డి సి పి కి వివరించారు.ప్రతి పౌర్ణమి రోజున అమ్మవారి శక్తి పీఠంలో జరిగే ప్రత్యేక పూజలు గురించి వివరించారు. సహస్ర చండీ యాగం ప్రాంగణంలో మట్టితో చండీ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని,అలాగే మహా కుంభాభిషేకం ప్రాధాన్యత వివరాలు కరుమారి దాసు తెలిపారు.చండీ యాగం కోసం ముస్తాబౌతున్న వేదిక ప్రాంగణాన్ని,అక్కడ నిర్మిస్తున్న షెడ్ ని ఏ డి సి పి కి చూపించారు.ఈ పూజ కార్యక్రమంలో వెంకట రత్నం తో పాటుగా నవమల్లెతీగ సాహిత్య మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ, పత్రిక సీనియర్ సబ్ ఎడిటర్ చొప్పా రాఘవేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెటీరియల్ అందజేత



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 27 : కొండుబొట్ల వారి పాలెం నందు పదవ తరగతి పరీక్షలు చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మెటీరియల్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి దేవకరణ, కుమ్మరి కిరణ్, మార్పు స్వప్న. మెటీరియల్ అందజేసి పరీక్షలు రాసే విద్యార్థులకి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు పరీక్ష రాసే విద్యార్థులకు ఆటో సౌకర్యం మొదటి రోజు నుంచి ఎగ్జామ్స్ ముగించే రోజు వరకు ఆటో ఏర్పాటు చేయడం జరిగింది

## చిట్వేలిలో వైయస్సార్ ఆసరా మూడో విడత

### :ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కోరుముట్ల శ్రీనివాసులు

అన్నమయ్య జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యంగా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు బాసటగా వైయస్సార్ ఆసరా మూడో విడత సంబరాల్లో భాగంగా గురువారం ఉదయం చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 446 గ్రూపులకు మూడు కోట్ల పదహారు లక్షల రూపాయల మెగా చెక్ ను లబ్ధిదారులకు అందచేసిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అనంతరం మహిళల కళ్ళల్లో ఇంతటి ఆనందాన్ని నింపిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ ను కట్ చేసిన మహిళలు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎల్వీ మోహన్ రెడ్డి,ఎంపీపీ చంద్ర,వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం రెడ్డి,ఎమ్మార్వో మురళికృష్ణ, ఎంపీడీఓ మోహన్, ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రాజుగుంట వైఎస్ఆర్సిపి యువ నాయకులు చిన్నరాయల్, ఏపీఎం మరియు సర్పంచ్లు, ఎంపీటీసీలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


**దక్షిణ మధ్య రైల్వే**

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్సైట్ www. scr. indian railways.gov.in పై చూడవచ్చును.

**Open e-Tender Notice No. DRM/Works/SC/37-43/2023/ OT, Dt. 21.03.23**

PUB/0285

భారత రాష్ట్రపతి కోసం మరియు తరపున, దిగువ సంతకం చేసినవారు 13.04.2023న 14.00 గంటల వరకు క్రింది పనుల కోసం ఇ–టెండర్ను ఆహ్వానిస్తారు.

వరుస నెం.: 01 e-Tender No.: 37_CR_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: SC-KZJ విభాగం SW 1) కాజీపేట స్టేషన్లో 12మీ వెడల్పు గల FOB ఏర్పాటు. SW 2) కాజీపేట స్టేషన్లో 03 ఎస్కలేటర్ల ఏర్పాటు. SW 3) కాజీపేట, యాదాద్రి & జనగాం స్టేషన్లలో ఒక్కొక్కటి 02 సంఖ్యల లిఫ్టులను ఏర్పాటు చేయడం. SW 4) కాజీపేట, యాదాద్రి & జనగాం స్టేషన్లలో COPల ఏర్పాటు (అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద). సుమారు టెండర్ విలువ: రూ. 17,87,21,455/– EMD.: రూ. 10,43,600/–

నెలల్లో పూర్తి కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 02 e-Tender No.: 38_N_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: KZJ-BPQ విభాగం: SW 1) రామగుండం స్టేషన్ వద్ద 12 m వెడల్పు FOB ప్రతిపాదించబడింది SW 2) రామగుండం వద్ద ప్రతి స్టేషన్కు 02 లిఫ్ట్ల సంఖ్యను ప్రతిపాదించింది, మంచిర్యాల్, పెద్దపల్లి స్టేషన్లు. SW 3) రామగుండం మరియు మంచిర్యాల్ స్టేషన్లలో ప్రతి స్టేషన్కు 03 సంఖ్యల ఎస్కలేటర్లను ప్రతిపాదించారు. SW 4) Sr.DEN/North/SC విభాగం (అమృత్భారత్ స్టేషన్ స్కీమ్ కింద) కింద రామగుండం, మంచిర్యాల్ మరియు పెద్దపల్లి స్టేషన్లలో ప్రతి స్టేషన్కి COPలు ప్రతిపాదించబడ్డాయి. సుమారు టెండర్ విలువ: రూ. 16,07,93,564/– EMD.: రూ. 9,54,000/– నెలల్లో పూర్తి చేసే కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 03 e-Tender No.: 39_W_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: VKB-PRLI విభాగం SW 1) బీదర్ & పర్లీ వైజనాథ్ స్టేషన్లలో 12మీ వెడల్పు గల FOB ఏర్పాటు. SW 2) బీదర్ & పార్లీ వైజనాథ్ స్టేషన్లలో ఒక్కొక్కటి 3 ఎస్కలేటర్ల ఏర్పాటు. SW 3) బీదర్, పర్లీవైజనాథ్ & జహీరాబాద్ స్టేషన్లలో ఒక్కొక్కటి 02 సంఖ్యల లిఫ్టుల ఏర్పాటు. SW4) బీదర్, పర్లీవైజనాథ్ & జహీరాబాద్ స్టేషన్లలో COPల ఏర్పాటు (అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద). సుమారు టెండర్ విలువ: రూ. 31,51,62,408/– EMD.:రూ 17,25,800/–

నెలల్లో పూర్తి కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 04 e-Tender No.: 40_W_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: SC-WADI విభాగం SW 1) వికారాబాద్ & తాండూర్ స్టేషన్లలో 12మీ వెడల్పు గల FOB ఏర్పాటు. SW 2) వికారాబాద్ మరియు తాండూరు స్టేషన్లలో ఒక్కొక్కటి 03 ఎస్కలేటర్ల ఏర్పాటు. SW 3) వికారాబాద్ మరియు తాండూరు స్టేషన్లలో ఒక్కొక్కటి 02 సంఖ్యల లిఫ్టులను ఏర్పాటు చేయడం. SW 4) వికారాబాద్ & తాండూరు స్టేషన్లలో COPల ఏర్పాటు (అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద). సుమారు టెండర్ విలువ: రూ. 24,67,11,513/– EMD.:రూ. 13,83,600/– నెలల్లో పూర్తి కాలం: 10

నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 05 ఇ–టెండర్ నెం.: 41_S_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: KZJ-BZA & DKJ-MUGR విభాగం – అమృత్ భారత్ స్టేషన్ పథకం SW కింద స్టేషన్ల సాఫ్ట్ అప్ గ్రేడేషన్ 1) వరంగల్లో 12మీ వెడల్పు FOB స్టేషన్లు. SW 2) వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాచలం రోడ్ & మధిర స్టేషన్లలో అదనపు COPలు మరియు ప్రస్తుత COPలకు మెరుగుదలలను ప్రతిపాదించారు. SW 3) వరంగల్ స్టేషన్లో 03 నంబర్ల లిఫ్టులు, ఖమ్మం స్టేషన్లో 2 నంబర్ల లిఫ్టులు మరియు మధిర స్టేషన్లో 02 నంబర్ల లిఫ్ట్లను ప్రతిపాదించారు. SW 4) వరంగల్ స్టేషన్లో 04 ఎస్కలేటర్లు మరియు ఖమ్మం స్టేషన్లో 03 ఎస్కలేటర్లను ప్రతిపాదించారు. సుమారు టెండర్ విలువ: రూ. 36,00,13,425/– EMD.:రూ. 19,50,100/– నెలల్లో పూర్తి కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 06 ఇ–టెండర్ నెం.: 42_S_SC_23_OT పని పేరు: KZJ-KI విభాగం: ఫార్మేషన్ ట్రీట్మెంట్ ద్వారా జియో టెక్స్టైల్తో పాటు బ్లాంకెటింగ్ మెటీరియల్తో పాటు కి.మీ: 530.30 నుండి 539.00 8.70 KMలు మరియు KM 10 నుండి 359 వరకు Sr.DEN / సౌత్ / SC సెక్షన్ కింద DN లైన్లో మొత్తం 20.70 KMల పొడవుకు 12.00 KMలు. సుమారు టెండర్ విలువ: రూ. 21,69,47,854/– EMD.:రూ. 12,34,700/–

నెలల్లో పూర్తి కాలం: నెలల్లో 12 నిర్వహణ కాలం: 3 నెలలు లేదా ఒక వర్షాకాలం

వరుస నెం.: 07 ఇ–టెండర్ నెం.: 43_S_SC_23_OT పని పేరు: KZJ KI విభాగం: KZJ-KI విభాగంలో (మొత్తం–59 యూనిట్లు) 3వ లైన్ పనులకు సంబంధించి స్టాఫ్ క్వార్టర్స్ ప్రతిపాదిత నిర్మాణం. సుమారు టెండర్ విలువ: రూ. 23,23,80,410/– EMD.:రూ. 13,11,900/– నెలల్లో పూర్తి కాలం: 12 నెలల్లో నిర్వహణ కాలం: 36

1. టెండరుదారులు ఇ–టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు.

2. కాబోయే టెండర్లందరూ ఆన్లైన్ చెల్లింపులు / BG ద్వారా మాత్రమే EMDని చెల్లించాలని అభ్యర్థించారు.

3. ఎటువంటి కారణం చూపకుండా టెండర్ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

4. కాబోయే టెండర్లందరూ DGYLVHG WR JHW *67,1 LGHQWLNFDWLRQ నంబర్లు మరియు వారి ఆఫర్తో పాటు సమర్పించండి.

**Sr.DEN/Co-ord/సికింద్రాబాద్**


## నిరుపేద చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు పంపిణీ

ఉదయగిరి ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం ఉదయం 10:00 కు వింజమూరు నుండి కలిగిరి పోవు రోడ్డులోని బొమ్మరాజు చెరువు ఎదురుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు, కాకర్ల సురేష్ ఆధ్వర్యంలోనియోజకవర్గం లోని పేదలను గుర్తించి 20 తోపుడు బండ్లు మన ట్రస్ట్ ద్వారా శ్రీ కాకర్ల సురేష్ పంపిణి చేశారు. అదే విధంగా జనవరి 8న ట్రస్ట్ ప్రారంభోత్సవం నాడు డ్రైవింగ్ నేర్చుకొనుటకు రిజిస్టర్ చేసుకున్న యువకులకు మొదటి విడతలో 10 మందికి డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమమును శ్రీ కాకర్ల సురేష్ ప్రారంభించి యువత తమ కాళ్ళపై తాము నిలబడుటకు పునాదులు వేశారు త్వరలో బీటీషియన్ మరియు టైలరింగ్ శిక్షణ కోర్సులను సైతం ప్రారంభిస్తామని తెలియచేసారు. నియోజకవర్గంలోని నిరుపేదలను గుర్తించి ఎన్నో సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన శ్రీ కాకర్ల సురేష్ గారి చేతుల మీదుగా, 1%ఙ% న్యూస్ వారు ముద్రించిన పంచాంగం పుస్తకాన్ని ఆవిష్కరించమని అభ్యర్థించగా, సురేష్ గారు ఆవిష్కరించారు. అనంతరం బొమ్మరాజు చెరువు గ్రామంలో వెన్ను నొప్పితో బాధపడుతున్నటువంటి చల్లా మాల్యాద్రి బాబును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని 10వేల రూపాయల తక్షణ ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ గారి వెంట కాకర్ల వెంకటసుబ్బయ్య, షేక్ ఖాజావలి, రత్నం, కిరణ్, మధు, కొండప నాయుడు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


**Open e-Tender Notice No. Dy.CE/GS/SC/10/2023/OT, Dt. 21.03.23**

PUB/0286

భారత రాష్ట్రపతి కోసం మరియు తరపున, దిగువ సంతకం చేసినవారు 12–04–2023న 14.00 గంటల వరకు క్రింది పనుల కోసం ఇ–టెండర్ను ఆహ్వానిస్తారు

వరుస నెం..1 e-Tender No.: 10_GS_SC_23_OT పని పేరు.: సికింద్రాబాద్ డివిజన్: హైటెక్ సిటీ, హఫీజ్పేట్ & కరీంనగర్ రైల్వే స్టేషన్లు – (SW-I): ర్యాంప్లతో 12 మీటర్ల వెడల్పు గల FOBల ఏర్పాటు, (SW-II ): COPల కేటాయింపు, (SW-III): అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద లిఫ్ట్లు (సివిల్ పోర్షన్) ఏర్పాటు. . ఇంచుమించు. టెండర్ విలువ: రూ. 429814427/– EMD: రూ. 2299100/– నెలల్లో పూర్తి చేసే కాలం: నెలల్లో 10 నెలల నిర్వహణ కాలం: 36 నెలలు

1. టెండరుదారులు ఇ–టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు.

2. కాబోయే టెండర్లందరూ ఆన్లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే EMDని చెల్లించాలని అభ్యర్థించారు.

3. ఎటువంటి కారణం చూపకుండా టెండర్ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

4. కాబోయే టెండర్లందరూ GSTIN గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్తో పాటు సమర్పించాలని సూచించారు.

**డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతి శక్తి, సికింద్రాబాద్.**

**A0401**

**తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్లోడింగ్ కోసం వెబ్సైట్** http://www.ireps.gov.in **లేదా** www. scr. indianrailways.gov.in **దర్శించండి.**


## విజయ దుర్గ యూత్ సొసైటీచేస్తున్న సేవలు అభినందనీయం

### రక్తదాన శిబిరానికి విద్యార్థుల నుండి అపూర్వ స్పందన



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం నాడు స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల లో విజయదుర్గా యూత్ సొసైటీ మరియు సీతం ఎన్ఎస్ఎస్ విభాగ విద్యార్థులు ఆధ్వర్యంలో కేశవపట్నం దుర్గారావు 67 వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఈ శిబిరాన్ని సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు ప్రారంభించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి పూర్వపు లోక్సభ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చు అని, రక్తదానం వలన మరొకరి ప్రాణం కాపాడొచ్చు అని తెలియజేశారు ఈ రక్తదాన శిబిరానికి 40 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. విజయ దుర్గ యూత్ సొసైటీ చేస్తున్న సేవలను కొనియాడారు, శిబిరాన్ని ఏర్పాటు చేసిన విజయ దుర్గ యూత్ సొసైటీ అధ్యక్షులు కేశవపట్నం చంద్రిక ను అభినందించారు. మరియు సంస్థ సభ్యులందరూ ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో విజయ దుర్గ యూత్ సొసైటీ అధ్యక్షులు. కేశవపట్నం చంద్రిక, విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తామాష్, రాయల్ క్యాబ్స్ శరత్, సభ్యులు జయలక్ష్మి, నవత, జ్యోతి హిమశ్రీ, షణ్ముఖ, మమ్ముల తిరుపతిరావు, కళ్యాణి, పూర్ణ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే చార్టెడ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ధ్యేయం




హిందూపురం: ప్రజాపాలన ప్రతినిధి: అనంతపురం డిస్ట్రిక్ట్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత – మహిళల హక్కులు భాధ్యతలు అనే అంశంపై స్థానిక రోటరీ క్లబ్ భవనంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతపురం ఐసిఏఐ బ్రాంచ్ చైర్మన్ చార్టెడ్ అకౌంటెంట్ పి.వి.వరదరాజు అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి అనంతపురం చార్టెడ్ అకౌంటెంట్ రష్మీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.. ముఖ్య అతిథులుగా యోగా మాస్టర్ కె.రాజేశ్వరి, ఇన్నర్ వీల్ ప్రేసిడెంట్ యన్ యస్ నందినిసుమంత్ పాల్గొన్నారు. సమావేశంలో స్త్రీలు, వాళ్ళ సమస్యలు –పరిష్కారముల గురించి మాట్లాడారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవింప పడతారో అక్కడ దేవతలు వుంటారని వ్యాఖ్యానించారు. సమాజంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ సందర్భములో హిందూపురంలోని ఛార్టర్డ్ అకౌంటెంట్స్ కోర్సులో ఉత్తీర్ణులైన విస్మయి, అలేఖ్య, సౌమ్యలను అతిథులు చేతుల మీదుగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు సిఏ సదానందయ్య , సిఏ వైష్ణవి, సివిల్ ఇంజనీర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడీ కేంద్రంలో పోషక పక్వాడా కార్యక్రమం




హిందూపురం:ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మండలంలోని మణేసముద్రం సెక్టార్ పరిధిలో వున్న అంగన్వాడీ సూపర్వైజర్ లలితమ్మ ఆధ్వర్యంలో పక్వాడ కార్యక్రమం జరిగింది. సోమవారం చిన్నగుడ్డంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వడా కార్యక్రమానిక సెక్టార్ పరిధిలో వున్న కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐ సి డి యస్ సూపర్ వైజర్ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమాలు మార్చ్ 20 నుండి ఏప్రిల్ 3 వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రం లో వివిద కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని, ఈ ఉత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజలలో చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది అని, పిల్లలకు బరువులు, ఎత్తులు తీసీ పౌష్టికాహార లోపం వున్న పిల్లలను గుర్తించి డాక్టర్ చేత ఆరోగ్య పరీక్షలు చేయించడం జరుగుతుందని, అవసరం అయితె హాస్పిటల్ కి రెఫర్ చేయించడం జరుగుతుంది అని,అలాగే చిరుధాన్యాలు అయిన మినుములు , సజ్జలు , కొర్రలు , జొన్నలు , రాగులు , పెసలు లాంటివి విరివిగా వాడే లాగా ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుంది అని, బాలామృతం ని 6 నెలలు నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా తినిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు బాలింతలు, చున్నారులు తది తరులు పాల్గోన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలలో 1వతరగతి విద్యార్థుల ప్రవేశము కొరకు దరఖాస్తుల ఆహ్వానం



అన్నమయ్య జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: చిట్వేలి మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ వారి నిర్ణయం మేరకు ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతిలో విద్యార్థుల ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది. ఆర్ టి ఈ, ఏ సిటీ 12(1)%ఛ% ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థులకు 25% సీట్లు బిసి, ఎస్సీ, ఎస్టీల మైనార్టీలకు ఉచితముగా విద్య అభ్యసించడానికి అవకాశం కల్పించబడినదని మండల విద్యాశాఖ అధికారి టి మహేశ్వరరావు ఇప్పటికీ మండలంలో అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు తమ పాఠశాల వివరాలను సిఎస్ లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. కనుక మండలంలోని బి సి ఎస్ టి ఎస్సీ మైనారిటీ అగ్రవర్ణ వర్గాల చెందిన ఓసి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు యాజమాన్యం పాఠశాలలో చేర్పించడానికి 18/3/23 నుండి 7/4/23. తేదీ వరకు తమ పిల్లల పేర్లను సిఎస్సి లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అర్హత కలిగిన పిల్లలను 13/4/23 తేదీ నా మొదటి విడత లాటరీ ద్వారా ఎంపిక చేయుదురు అని ఈ విధముగా ఎంపిక విడత లాటరీ 29/423 తేదీ నిర్వహించబను. దీని ద్వారా ప్రవేశపొందిన పిల్లలు 1/5/23 తేదీ నుండి 5వ తేదీ లోపల చేరవలెనని వారు తెలియజేశారు. పై చూపించిన ప్రైవేటు యాజమాన్యంలో పాఠశాలలలో ప్రదేశాలకు సంబంధించిన రిజర్వేషన్ ఈ క్రింద విధముగా అమలు చేయబడినది. 1) అనాధులు/హెచ్ఐవి బాధిత అంగవైకల్యం వారికి 5/% 2) ఎస్సీ కేటగిరి వారికి 10% 3) ఎస్ టి కేటగిరి వారికి 4% 4). బీసీ మైనార్టీలకు అగ్రవర్ణాలకి 6%వీరికి ఆదాయము గ్రామీణ ప్రాంతాలలో 1.20,000 మించకూడదని పట్టణ ప్రాంతము వారికి 1.44,000. పై విధముగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వము ప్రైవేటు యాజమాన్యాలకు సూచించిన విధముగా ఫీజులు చెల్లించాలి పట్టణ ప్రాంతం వారికి 8000 గ్రామీణ ప్రాంతాల వారికి 6500. కావున చిట్వేల్ మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి ఓసీలకు చెందిన తల్లిదండ్రులకు యాజమాన్య పాఠశాలలో ఒకటవ తరగతి చేర్పించుటకు తమ పిల్లలను సిసి లాగిన్ లో రిజిస్టర్ చేయించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా




అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్లో ఏపీపీఎస్సీ గ్రూప్ –1 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. షెడ్యూల్ ప్రకారం..ఏప్రిల్ 23 నుంచి 29వరకు ఈ పరీక్షలు జరగాల్సి ఉండగా జూన్ తొలి వారానికి వాయిదా వేశారు. ఏప్రిల్ 24 నుంచి మే 18వరకు సివిల్స్ ఇంటర్వ్యూలు ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించినట్టు అధికారులు వెల్లడించారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను జూన్ 3 నుంచి 9వరకు నిర్వహించనున్నట్టు ఏపీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. నిన్న యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఏపీపీఎస్సీ తాజా నిర్ణయం తీసుకుంది. సివిల్స్ ఇంటర్వ్యూలకు ఏపీ నుంచి గ్రూప్ 1 పరీక్ష రాసే 25మంది అభ్యర్థులు హాజరు కావాల్సిఉంది. వారిని దృష్టిలో ఉంచుకొని అధికారులు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల తేదీల్లో ఈ మార్పులు చేశారు..

## పులివెందులలో కాల్పుల కలకలం..



గాయాలతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న దిలీప్

పులివెందుల:ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ జిల్లా, సీఎం జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో తుపాకీ కాల్పుల ఘటన కలకలం రేపింది. భరత్ కుమార్ యాదవ్ అనే వ్యక్తి తన తుపాకీ తీసుకొని ఇద్దరు వ్యక్తులపై నిర్దాక్షిణ్యంగా కాల్పులకు తెగబడ్డాడు..ఈ ఘటనలో తీవ్ర గాయాలైన దిలీప్, మహబూబ్ బాషా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. భరత్ కుమార్ యాదవ్, పులివెందుల పట్టణంలోని గొర్రెల వ్యాపారి దిలీప్ మధ్య ఆర్థికలావాదేవీలు ఉన్నాయి. గత వారం రోజులుగా ఇద్దరూ డబ్బుల విషయంలో గొడవపడుతున్నట్టు సమాచారం. దిలీప్.. భరత్కుమార్ యాదవ్కు అప్పు ఉండటంతో ఆ విషయంలో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పులివెందులలోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఈరోజు మధ్యాహ్నం ఇద్దరూ తీవ్రస్థాయిలో ఘర్షణకు దిగడంతో.. హుటాహుటిన ఇంట్లోకి దూసుకెళ్లిన భరత్కుమార్ యాదవ్ తనవద్ద ఉన్న తుపాకీతో కాల్పులు జరిపాడు. దిలీప్ ఛాతి, నుదిటిపై కాల్పులు జరిపినట్టు సమాచారం. ఆ సమయంలోనే అతడి పక్కనే ఉన్న దిలీప్ స్నేహితుడు మహబూబ్ బాషా అడ్డుకొనే ప్రయత్నం చేయగా.. అతడిపైనా కాల్పులు జరిపినట్టు బాధితులు చెబుతున్నారు. గాయాలతో వీరిద్దరూ ఆలయం మెట్ల వద్ద కింద పడిపోవడంతో భరత్కుమార్ యాదవ్ అక్కడి నుంచి తుపాకీతో పరారయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో బాధితులను చికిత్స నిమిత్తం పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారు. దిలీప్ పరిస్థితి విషమంగా ఉండటంతో కొద్ది సేపటి క్రితమే అతడిని ప్రాథమిక చికిత్స అనంతరం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. గతంలో వైఎస్ వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొని, సీబీఐ విచారణకు హాజరైన భరత్కుమార్ యాదవ్కు అసలు తుపాకీ ఎక్కడి నుంచి వచ్చిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భరత్ కుమార్ యాదవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. రంగంలోకి దిగిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

## కనిగిరి బిజెపి అసెంబ్లీ కన్వీనర్గా కొండిశెట్టి




కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి: :గౌరవనీయులు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు గారు కనిగిరి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ గా నియమించినందుకు, గౌరవనీయులు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు గారికి కొండిశెట్టి వెంకట రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతకు సహకరించిన, గౌరవనీయులు రాష్ట్ర సంఘటన మంత్రివర్యులు మధుకర్ జి గారికి, జాతీయ నాయకురాలు పురందేశ్వరి గారికి, సత్య కుమార్ గారికి, జీవీఎల్ నరసింహారావు గారికి, బిజెపి రాష్ట్ర సహాయం ఇంచార్జి సునీల్ దేవర్ జి గారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జ్ శ్రీ సూర్యనారాయణ రాజు గారికి, జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శిశ్రీ రమేష్ నాయుడు గారికి, జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ పి వి శివారెడ్డి గారికి, బిజెపి కేంద్ర, రాష్ట్ర వివిధ బాధ్యతలో ఉన్న పదాధికారులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా బిజెపి నాయకులకు కొండిశెట్టి వెంకట రమణయ్య హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నా మీద ఎంతో నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ కి ఈ నియోజకవర్గంలో బిజెపి ని యాక్టివ్ గా గతంలో లాగే కష్టపడి ,పని చేస్తూనే మరోవైపు వివిధ సామాజిక సేవ, కార్యక్రమాలు ప్రజా సమస్యలు పై పోరాటాలు చేపడుతూ నిత్యం ప్రజలతో సంబంధాలతో కొనసాగిస్తుండడం కొత్త పాత కలయికతో నా శక్తి మేరకు గతంలో లాగే కష్టపడి ,సంస్థగతంగా పార్టీ నిర్మాణం మందుకు తీసుకెళ్తానని రానున్న రాబోవు ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు తీసుకొస్తానని కొండిశెట్టి మరోసారి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## గవర్నర్ను కలిసిన ఏపీ సమాచార కమిషన్ సభ్యులు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ను మంగళవారం ఇక్కడి రాజ్భవన్లో మర్యాదపూర్వకంగా సందర్శించిన ప్రధాన సమాచార కమిషనర్, ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ సభ్యులు ఆర్. మహబూబ్ బాషా. కట్టా జనార్ధనరావు, ఇలాపురం రాజా, ఆర్. శ్రీనివాసరావు, శ్రీ యు. హరి ప్రసాద్ రెడ్డి, శ్రీ కె. చెన్నా రెడ్డి, పి. శామ్యూల్ జోనాథన్ మరియు సెక్రటరీ (లా) జి. శ్రీనివాసులుతో కూడిన ఏపీ సమాచార కమిషన్ సభ్యులు, గవర్నర్ను కలిసి కమిషన్ పనితీరు, రాష్ట్రంలో ఆర్టీఐ చట్టం అమలుపై సంక్షిప్త నివేదికను సమర్పించారు.

# సామ్ ను ఇంత క్యూట్ గా చూసి ఎన్నాళ్లయిందో కదా!



స్టార్ హీరోయిన్ సమంత శాకుంతలం సినిమా ప్రమోషన్ లో బిజీగా ఉంది. కొన్ని నెలలుగా సమంత మయోసైటిస్ సమస్యతో బాధపడుతూ మీడియా కు పూర్తిగా దూరం అయింది. ఒకానొక సమయంలో సమంత కనీసం అడుగు తీసి అడుగు పెట్టలేక పోయింది. ఈ విషయాన్ని స్వయంగా సమంత చెప్పుకొచ్చిన విషయం తెల్సిందే.కొన్ని నెలల పాటు అనారోగ్య సమస్యల కారణంగా ఫేస్ లో కూడా గ్లో మిస్ అయింది. సమంత గతంలో మాదిరిగా అందంగా లేదని కొందరు ఆ మధ్య కామెంట్స్ చేశారు.. సమంత ఆ కామెంట్స్ కు కౌంటర్ ఇచ్చింది. మళ్లీ తన పూర్వ రూపంలోకి వచ్చిన సమంత అభిమానులను సర్ ప్రైజ్ చేసింది. శాకుంతలం సినిమా ప్రమోషన్ లో సమంత చాలా యాక్టివ్ గా కనిపించింది.సమంత యొక్క అందం విషయంలో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. స్కిన్ షో చేసినా.. పద్ధతైన డ్రెస్ లో ఫోటో షూట్స్ చేసినా కూడా వైరల్ అవుతాయి. సమంత ఫోటోలు చాలా రోజుల తర్వాత ఫ్యాన్స్ దృష్టి ని ఆకర్షిస్తున్నాయి. తాజాగా తెల్లటి డ్రెస్ లో క్యూట్ స్టిల్స్ ను షేర్ చేసిన సమంత అందరి దృష్టిని ఆకర్షించింది.సమంత షేర్ చేసిన ఈ ఫోటోలకు అభిమానులు తెగ లైక్స్ చేస్తున్నారు. సామ్ ఇన్ స్టా లో ఈ ఫోటోలు షేర్ చేసిన గంటలోనే ఏకంగా ఆరు లక్షల లైక్స్ ను సొంతం చేసుకుంది. ఈ స్థాయిలో సామ్ ఫోటోలకు రెస్పాన్స్ దక్కడం ఈమధ్య కాలంలో రేర్ గా జరుగుతుంది. సామ్ ను ఇంత క్యూట్ గా చూసి ఎన్నాళ్లయిందో అంటూ అభిమానులు తెగ కామెంట్స్ చేస్తూ మురిసిపోతున్నారు.

# సినిమా సూపర్ కలెక్షన్స్ మాత్రం నిల్!



సినీ జనాల అభిరుచి మారింది మారుతూ వస్తోంది. గొప్ప సినిమా మాత్రమే సరిపోదు అంతే గొప్పగా చెప్పాలి. అప్పుడే అది ప్రేక్షకులకు నచ్చుతుంది. మంచి సినిమా తీశామని మూవీ మేకర్స్ అనుకుంటే సరిపోదు ఆ మంచి మూవీ ఎంత మంచిగా నడిపించామనేది కూడా ముఖ్యమే. ఇది మరోసారి రుజువు అయింది తాజాగా. సీనియర్ దర్శకుడు కృష్ణవంశీ తెరకెక్కించిన మూవీ రంగమార్తాండ. మంచి పాజిటివ్ టాక్ అందుకుంది. పేరుమోసిన దర్శకుడు పేరు మోసిన నటులు అప్పటికే మంచి హిట్ అందుకున్న స్టోరీ. అయినా రంగమార్తాండకు కలెక్షన్లు లేవు. ఒకటీ రెండు చోట్ల తప్పించి ఎక్కడా పెద్దగా ఆడిన దాఖలాలు కనిపించడం లేదు. మరి రంగమార్తాండ సినిమా బాలేదా నెగెటివ్ టాక్ వచ్చిందా అంటే అదీ కాదు. ఎందుకంటే బలగం మూవీ కంటే ఒకింత ఎక్కువ ప్రశంసలే దక్కాయి. కానీ కలెక్షన్లలో అది కనిపించడం లేదు. రియాలిటీలో రంగమార్తాండ అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. మరోవైపు కమెడియన్ వేణు యెల్దండి తెరకెక్కించిన బలగం మూవీ మంచి పాజిటివ్ టాక్ అందుకుంది. ఈ డైరెక్టర్ కు ఇదే మొదటి సినిమా నటీనటులు కూడా పెద్దగా తెలిసిన వారు కాదు. చాలా వరకు కొత్త వారే. కథ కూడా కొత్తదే. కానీ సంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్లు చూపించడంలో దర్శకుడు సఫలం అయ్యాడు. కట్ చేస్తే సూపర్ హిట్ అందుకుంది. కలెక్షన్లు కూడా జోరుగా వస్తున్నాయి. ఒకవైపు ఓటీటీలో విడుదల అయినప్పటికీ.. ఇప్పటికీ థియేటర్లలో ఫుల్ జోష్ తో నడుస్తోంది. ఈ రెండింటి నుండి తెలుస్తుంది ఏమిటంటే.. జనాలు కొత్త సినిమాలను రానెస్ ఉన్న సినిమాలను సంస్కృతి సాంప్రదాయాలకు పట్టం కట్టే సినిమాలను ఇష్టపడుతున్నారు. కానీ ఆ కథ చెప్పే తీరు కూడా బాగుంటేనే కలెక్షన్ల రూపంలో వారి ప్రేమను చూపిస్తున్నారు. రంగమార్తాండ సినిమా విడుదలకు ముందు పలు స్పెషల్ షోలో వేశారు. సినీ ప్రముఖులకు విశ్లేషకులు సినిమా చూపించారు. రంగమార్తాండ చూసిన వారంతా సినిమా బాగుంది కానీ కలెక్షన్లు రావని చెప్పేశారట.

ఆ మాటలే ఇప్పుడు నిజం అయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు.

# ఏజెంట్ డిఫరెంట్ ప్రమోషన్స్



అఖిల్ అక్కినేని గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే అఖిల్ అనే సినిమాతో 2015లో సినీ రంగంలో అడుగు పెట్టిన ఇతడు.. మరో మూడు సినిమాల్లోనూ నటించి మెప్పించాడు. తాజాగా ఆయన ఏజెంట్ అని సినిమాలో హీరోగా చేస్తున్నాడు. అయితే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన రెండు పాటలను విడుదల చేశారు. ఈ రెండు పాటలకు కూడా విపరీతమైన క్రేజ్ వచ్చింది.తెలుగుతో పాటు హిందీ తమిళ కన్నడ మలయాళ భాషల్లో తెరకెక్కిన ఈ సినిమాకు దేశ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలోనే సినిమాను ప్రమోట్ చేసేందుకు మేకర్స్ వినూత్నంగా ప్లాన్ చేశారు.ప్రమోషన్లలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ ను కూడా భాగం చేస్తున్నారు. ఈ క్రమంలోనే వీరి కోసం రిజిస్ట్రేషన్లను కూడా ప్రారంభించారు. హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాల నుండి వారిని ఆహ్వానిస్తున్నారు.నటీనటులతో పాటు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల మధ్య కొలాబరేషన్ అనేది సినీ ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ చేసేందుకు చాలా బాగా ఉపయోగపడుతుందని అంతా భావిస్తున్నారు. ఇది చాలా అద్భుతమైన ఆలోచన అని దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేయడం వల్ల ఏజెంట్ సినిమా భారీ సంచలనాన్ని సృష్టిస్తుందని అనుకుంటున్నారు. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే ఈ చిత్రానికి వక్కంతం వంశీ కథ అందించగా.. అనిల్ సుంకరకు చెందిన ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ సురేందర్ రెడ్డికి చెందిన సరెండర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రాగూల్ హెరియన్ థారుమాన్ సినిమాటోగ్రఫీ చేస్తుండగా... నవీన్ నూలీ ఎడిటర్ గా పని చేస్తున్నారు. అయితే ఈ చిత్రం సినీ ప్రేక్షకులను ఏ రేంజ్ లో ఆకట్టుకుంటుందో చూడాలి మరి. ఈ చిత్రం వేసవి కానుకగా ఏప్రిల్ 28వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది.

# విజయ్ "లియో" పై లేటెస్ట్ అప్డేట్.!




ఇళయ దళపతి విజయ్ జోసెఫ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా "వారిసు" తో అయితే తన కెరీర్ లో భారీ హిట్ ని సొంతం చేసుకోగా ఇక దీని తర్వాత స్టార్ట్ చేసిన క్రేజీ ప్రాజెక్ట్ "లియో" పై భారీ అంచనాలు అయితే నెలకొన్నాయి. దర్శకుడు లోకేష్ కనగ రాజ్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా రీసెంట్ గానే కాశ్మీర్ లో ఓ కీలక షెడ్యూల్ ని కంప్లీట్ చేసుకోగా ఇప్పుడు మరో షెడ్యూల్ పై అయితే లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది.నెక్స్ట్ యూనిట్ అంతా ఈ మార్చ్ 29న అయితే కొత్త షెడ్యూల్ ని ఈ చెన్నై లో స్టార్ట్ చేయనున్నారట. అలాగే అక్కడితో పాటుగా హైదరాబాద్ లో కూడా కొన్ని సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉందట. మరి ఈ సినిమా షూటింగ్ అయితే ఇపుడు పక్కా ప్లానింగ్ ప్రకారం కొనసాగుతుండగా టోటల్ షూట్ ని ఏప్రిల్ లేదా మే నాటికి కంప్లీట్ చేసేయనున్నారట. అలాగే అక్టోబర్ 19న అయితే గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కానుంది.

# థమన్ ఈసారి మరింత హార్డ్ వర్క్



త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం తన 28వ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్ సూపర్ స్టార్ మహేష్ బాబు కలయికలో వస్తున్న 3వ సినిమా కావడంతో మహేష్ అభిమానులు ఈ మూవీ పై చాలా హోప్స్ పెట్టుకున్నారు.గతంలో వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన అతడు ఖలేజా థియేటర్లో కమర్షియల్ సక్సెస్ కాలేదు. కానీ టీవీలలో మాత్రం ప్రేక్షకులకు బాగా చేరువయ్యాయి. ఈ నేపథ్యంలో ఈసారి త్రివిక్రమ్ ఎలాంటి ప్రయోగాలు చేయకుండా సూపర్ స్టార్ ఇమేజ్ ని దృష్టిలో ఉంచుకొని మూవీ చేస్తాడు అనే మాట వినిపిస్తుంది. ఇప్పటికీ అజ్ఞాతవాసి సినిమా తో డిజాస్టర్ కొట్టిన త్రివిక్రమ్ శ్రీనివాస్ తర్వాత అరవింద సమేత అల వైకుంఠపురంలో మూవీస్ తో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకున్నారు. ఇక ఈ సినిమా కి ఎస్ఎస్ తమన్ సంగీతం అందిస్తూ ఉండడం విశేషం. అరవింద సమేత అల వైకుంఠపురంలో సినిమాల కు తమన్ మ్యూజిక్ అందించారు. ఈ రెండు సినిమాల ఆల్బమ్స్ కూడా మ్యూజికల్ గా సూపర్ హిట్ అయ్యాయి. అల వైకుంటపురంలో సినిమాలో ని పాటలైతే ఇండియన్ వైడ్ గా సెన్సేషన్ ఆయన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సూపర్ స్టార్ తో చేయబోయే సినిమా సాంగ్స్ కూడా అంతకుమించి అనేలా ఉండాలని భావిస్తున్నారు. అయితే ఎస్ఎస్ తమన్ ఇప్పటికే ఈ మూవీ కోసం కొన్ని సాంగ్స్ మాటల మాంత్రికుడు కి ఇచ్చినట్లు గా టాలీవుడ్ సర్కిల్ లో అనిపిస్తుంది. అయితే తమన్ ఇచ్చిన ట్రాక్స్ విషయంలో అంత సంతృప్తికరం గా లేరని టాక్. ఈ నేపథ్యంలో మరింత గా తమన్ ఈ సినిమా పాటలు విషయంలో హార్డ్ వర్క్ చేస్తున్నారని తెలుస్తుంది. సూపర్ స్టార్ మాస్ ఇమేజ్ కి సరిపోయే విధంగా సాంగ్స్ ఉండాలని మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కి క్లారిటీ ఇచ్చినట్టు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తూ ఉన్న మాట. మరి తమను ఈ సినిమా కోసం ఎంత కష్టపడి పర్ఫెక్ట్ సాంగ్స్ ఇస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# "గార్గి" కి అవార్డ్ అందుకున్న సాయి పల్లవి..



ప్రస్తుతం మన సౌత్ ఇండియా సినిమా దగ్గర భారీ క్రేజ్ ని సొంతం చేసుకుని లేడీ పవర్ స్టార్ గా మారిన హీరోయిన్ ఎవరన్నా ఉన్నారు అంటే అది నాచురల్ నటి సాయి పల్లవి అని చెప్పాలి. అయితే సాయి పల్లవి నటించిన రీసెంట్ హార్డ్ హిట్టింగ్ సినిమా "గార్గి" గత ఏడాది రిలీజ్ అయ్యి మంచి హిట్ అయ్యి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అలాగే అందులో సాయి పల్లవి నటనకి కూడా ప్రత్యేక అప్లాజ్ దక్కగా లేటెస్ట్ గా అయితే సాయి పల్లవికి బెస్ట్ యాక్ట్రెస్ గా ముంబై లో జరిగిన క్రిటిక్స్ ఛాయిస్ అవార్డ్స్ లో ఆమెకి దక్కింది. అయితే ఈ ఈవెంట్ కి హాజరైన ఈ నాచురల్ బ్యూటీ తాలూకా ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. రెడ్ సారీ లో సాయి పల్లవి చాలా ఎలెగంట్ గా కనిపిస్తుండగా ఇప్పుడు ఆ ఫోటోలతో పాటుగా ఆమె పేరు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com